రిజిష్టరు నెం. యం. 3289 | విడిప్రతికణా | రిజిష్టరు యస్ నెం. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ [illegible] ఫిబ్రవరి ౨౨ వతేది ౧౯౩౭ సోమవారము | అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. | సంచిక ౭౨

శా॥ శ ౧౮౫౮ = శ్రీధాతసం॥ మాఘ శు॥ ౧౨ సోమవారము = ౨౨ వ ఫర్వరి ౧౯౩౭ క్రీ.

శ్రీకృష్ణదేవరాయలు

రచయిత:

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు

ఇది ఈఫర్వరి ౮ వ తేది సోమవారమునాడు హైదరాబాదు నగరమందు సుల్తానుబజారులో నుండు శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషా నిలయమున శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భమున చదువబడిన ఉపన్యాసము —

విజయనగర సామ్రాజ్యనిర్మాణమునుగురించి, విజయనగర సామ్రాజ్య పరమార్థమును గురించి విన్న తమకు విచేదించియున్నాను. విద్యారణ్యమహామునీంద్రుల దీవనలబొంది విజయనగరము దినదినాభివృద్ధినొంది రాజ్యమై, మహారాజ్యమై, సామ్రాజ్యమై విరాజిల్లి శత్రులోకము గుండెలు తల్లడిల్లునట్లు చేసినది. ఇంతమాత్రము అంతమాత్రము కాలముకాదు — విజయనగరాధీశులు హిందూధర్మదేవతను రక్షించు పూనికను మూర్ధుండబెట్టి దానికి పట్టముకట్టి మూడువందల సంవత్సరముల కాలము అలసట యెరుగని కార్యదీక్షతో పారతంత్ర్యములులేని భక్తియుక్తులతో ఏమాత్రమును మాలిన్యమును పొందని మనశ్శుద్ధితో ఆదేవత నుపాసించినారు, సేవించినారు. ఒకరాయిద్దరా, విజయనగరాధీశులు ఎందరుద్భవిల్లి నాలుగుసులయందును చూటకు తమయాజ్ఞకు నలంకారములు కావించి సేవించినవారు.

హరిహరరాయలు, బుక్కరాయలు, కంపరాయలు, మారప, ముద్దప్పలను, ఈసోదరపంచకమును హరిహర బుక్కరాయాదులను గురించి విన్న మీరు కొంతవివరియేయున్నారు. ఎట్లయిననేమి విజయనగరసింహాసనము బుక్కరాయల సంతతివారిలో నిలిచిపోయినది — బుక్కరాయలు విద్యారణ్యులవారికి పరమవిధేయుడును, పరమప్రియుడునయిన శిష్యుడగుటవలననో, అతని పూర్వపుణ్యఫలమువననో, హరిహరబుక్కరాయాదులు క్రొత్తగ రాజ్యమును స్థాపించి మహామండలేశ్వరులే యగువారుకాని బుక్కరాయలు కుమారుడైన రెండవహరిహరరాయల నాటికి దక్షిణాపథవిజయముపూర్తియై యిటు తూర్పుసముద్రము అటుపశ్చిమసముద్రము అటుదక్షిణసముద్రమును విజయనగర సామ్రాజ్యమునకు హద్దులయినవి. విజయనగరాధీశులిక మహామండలేశ్వరులెందుకయ్యెదరు? వారిప్పుడు మహారాజాధిరాజులే కారు రాజపరమేశ్వరులు కూడను. అంతేకాదు, వారిపుడు భాషిగెతప్పువరాయరగండలు — ఆడినమాటతప్పురాజులను శిక్షించువారయ్యినారు. రెండవ హరిహరరాయల కాలమునాటికి వెలసిన విజయపరంపరల ననుసరించి వారు మూరురాయరగండలు కూడ అయినారు. రాజ్యవ్యాప్తితో, అధికారవిస్తృతితో విజయనగరాధీశుల బిరుదావళియును పెరిగినవి. బిరుదావళులకనుగుణ్యముగ అధికారమున కనుగుణ్యముగ బిరుదములును పెరుగుచుపోయిన కాలమున దేవరాయ మహారాయలు, ప్రౌఢదేవరాయలు, మల్లికార్జునరాయలు [illegible] [illegible]

వెన్ని కొన్ని సంగ్రామములయందు అపజయములు సంభవించుగాక — ధర్మసంస్థాపనముకొరకు, రాజ్యవిస్తృతికొరకు చేయు సమరశతములలో అప్పుడప్పుడు అపజయములు సంభవించినను అదివారికి కీర్తికొరకే కాదు — మొత్తముమీద విజయనగరమునేలిన సంగమవంశమువారు విజయనగరసామ్రాజ్యము నఖండవైభవముతో, అనుపమాన సామర్థ్యముతో పరిపాలించిరనుటకు ఈ వంశమువారి కాలమున ఈసామ్రాజ్యముపొందినవ్యాప్తియే తార్కాణము. విజయనగర సామ్రాజ్యమున కెక్కుడులేని ప్రాముఖ్యమును వచ్చినది. జనసంఖ్య హెచ్చినది. భాగ్యవైభవములు హెచ్చినవి. సర్వవిషయములయందును అభివృద్ధికలిగినది. ఈ విజయనగరసామ్రాజ్యమున ధర్మమునకవిధమునకో అవిధమునకో కవులకు, పండితులకు కూడ చల్లనినీడదొరకినది. పండితప్రకాండుల వాక్యార్థములను, కవికోకిలములకూజితములను విజయనగర సభామండపములకు అలంకారములైనవి. మాసములుగడచినవి. ఏండ్లు గడచినవి, తుదకొక్కశతాబ్దముకూడ తరలిపోయినది. చిన్నచిన్న కుహనులు, మహావాయు సంక్షోభములు ఎన్నోవచ్చినవి అవి విజయనగర రత్నసింహాసనమునకు చలనము లేకపోయినది. తానినూగాడించి పెకలింపగలశత్రువు లేరన్నది. తేటతెల్లమయినది. చంద్రకాంతమువలె వజ్రప్రకాశమువలెనయినది విజయనగరశత్రువులపని. విజయనగర సింహాసనమునకు మంచివచ్చినా చెడ్డవచ్చినా అది హిందూలోకమునుండియే సంభవింపవలెనన్నది నిర్ధారితమైనది. హిందువులిందువలననే మైసూరువారికి [illegible]

సంగమవంశముగారికి [illegible] [illegible]

వారు ఒకరాయిద్దరా, ఒక్కొక్క మహారాజునకు ఒక్కొక్కప్పుడు ప్రాణిలను మించియుండువారుబిడ్డలు. సంగమవంశముకు వారు "అతి సంతానము" దుఃఖభాజనమును కష్టప్రదమునేకాదు ఉపద్రవకరమేయైనది. రాజకుమారుల లోమాత్సర్యము లుపెరిగినవి. ప్రజలలో రాజుల యెడ మనసులు విరిగినవి. కుదకుదంపి నాథులలో మంత్రులలో రాజ్యాధికారమును పెట్టటవగాని ఇకవిజయనగరసామ్రాజ్య సుస్థితికే భంగము వాటిల్లునట్లు కనిపించినది. అది విరూపాక్షరాయల కాలము. సంగమవంశమునందలి కడపటిప్రభువు సన్నిహితులయిన దాయాదులను చంపించి విజృంభించినాడు. పచ్చినవారందరు భూతముగా బాధించినారట. రాజప్రాసాదమునుండు వారికి రాత్రులు నిద్రలులేవు. రాత్రులవేళల ఈరాజప్రాసాదముల ఈమూలమూలల పు ఒక్కొకేకోలాహలము ప్రతికయుండియు వచ్చినంత బాధననుభవించినాడు విరూపాక్షరాయలు. తుదకు వైష్ణవాచార్యసన్నిధుల కృపావిశేషము చేతను బాధతగ్గిన విరూపాక్షరాయలు వైష్ణవమతమును స్వీకరించినాడు. బాధతగ్గినను రాయలకు రాజ్యపరిపాలనమునకంత సమర్థత లేకపోయినది. రాజు అసమర్థుడుకాగా సామంతులను చేయవలసినది ప్రజా [illegible] సన్నిహితమయినది రాజ్యమును సంరక్షింపవలెను హిందూధర్మమును పరిరక్షింపవలెను ముందుకువచ్చినాడు [illegible] సాళువవంశ నరసింహరాయలు. సంగమవంశమువారి యధికారము దురంతమైన సుఖస్వప్నమువలె కరిగిపోయినది. ఇక రాజ్యమును [illegible] [illegible]

అప్పటికి కళింగము [illegible] మహావైభవముతో మెరసూరలాడుచున్నది. గజపతుల పరిపాలనమునట కటకము రాజధానిగ

జగన్నాథుడు పాష్యదైవముగ రాజ్యమేలినవారు. వారి సైన్యమున గండరమథికమగుటచేతనే వారికి గజపతులన్న బిరుదు పేరబ్బినది. మధ్యయుగమున జరిగినయుద్ధములలోకూడ ఏనుగులకున్న ప్రాముఖ్యమింతయంతకాదు. విజృంభించెనా, నలురంగమునకు గజఘటా కదులుతేరయుండినది అంతయు భీభత్సమే. అట్టి గజములన్న భయపడనివారెవరు? అందువలన ఈదేశమున గజపతివంశము స్థాపించిన కపిలేశ్వరదేవుడు బాహుబలసంపన్నుడు. సమరవిద్యావిశారదుడు, ఆనేకశతాబ్దములనుండి కళింగమున అంతకుపూర్వము రాజ్యమేలుచుండిన గంగవంశమువారిని చితుకద్రొక్కి రాజ్యాధికారము కైవసము చేజిక్కించుకొన్నవాడు. రాజ్యమునకు వచ్చినవెంటనే చక్కని యేర్పాటులు కావించి రాజ్యవ్యవస్థ చక్కదిద్దుకొన్నవాడు. రాజ్యమునంతయు పదునారుగురు సామంతరాజులకు పంపకము పెట్టి బలిప్రాభవములను సంతరించి యుద్ధమాకలులేక రాజ్యమేలినవాడు. అట్టివానికి రాజ్యమును విస్తరింపజేయు బుద్ధిపుట్టినది, ఇక పాతనికడేమిటి? కృష్ణానదివరకు వచ్చునరికి విజయనగరరాజపతాక విద్యానగరపు కోటకొత్తళము అనిపాడ మిన్నంటిరెపరెపనిని, అతనికి కన్నులు జేవురించినవి. అతని కనుసన్నగనిపెట్టి కళింగసైన్యము పాటూపాటుగ ప్రయాణములు విజయనగర పరిసరసీమలకుచ్చి ఎడీపలు చేసినవి. దెబ్బతిన్నది విజయనగరము, విజయోద్ధతితో కపిలేశ్వరుడు కంచిపుర పర్యంతము దండయాత్రసాగించినాడు. ఆంగ్లకాలెండర్లో జరగినవి. సంగమవంశమువారి పరిపాలనము అంత్యకాలాన నరసింహరాయలు తీసంగతులు మరచిపోలేదు. కళింగరాజ్యము దినదినాభివృద్ధినొందుచున్నది. గోదావరీ, కృష్ణానదులు దేవతాగ్రహవేళల కళింగాధిపతులకిచ్చి మేకపలములను సమర్పించిన రాజమహేంద్రవరము, కొండవీడు, కొండపల్లి మొదలగు నెల్లూరు మండలములందలి ఉదయగిరిదుర్గములుకూడ కళింగగజపతుల యధికారమునకు వచ్చినవి. రాజ్యసంపాదనము కళింగాధీశుల పరమాకాంక్షయైనది. అందునిమిత్తము విమతస్థులతో స్నేహము నొందుటకూడ కళింగగజపతులు సంశయింపలేదు. విమతరాజులను తోడుతీసుకొని కళింగగజపతులు విజయనగరసామ్రాజ్యమును బాధించి తాగినదండనచేయ సంకల్పించిరి. ఆపట్టికి జ్ఞాపకమున్నది అప్పటి అన్యాయములను చెప్పనుంటున్న వారి కప్పటికి [illegible] [illegible]

ధాశచక్యమును లేకపోయినది ప్రతిజ్ఞాశేషమును బున కొనబడినది ఇక రాజ్యముగతియేమి? ఇంక మతుసుర నరసానాయకుని ఖడ్గము రాజసేనయ ముకుటముపట్టెపై పెరయుచుండగ నే సాళువ నరసింహరాయలు అసువులువిడిచినాడు స్వామిభక్తి సంపన్నుడు నరసానాయకుడు కడుపమర్థుడు రాజ్యమునకాపింపక సాళువనరసింహరాయల కుమారునికి పట్టముకట్టి రాజ్యరక్షణ భారమును తా నేవహించెను సాళువనరసింహ రాయలకాలమునుండి యూరోపుదేశీయులు ఈ దూదేశమునకు వచ్చుచుండిరి దక్షిణహిందూదేశము పశ్చిమతీరమునయున్న గోవానగరము పోర్చుగీసువారికి విజయనగర రాజ్యమైత్రియే వారికి కరిగోచరముయినది వారినుండి విజయనగరమే నరసింగరాజ్యము (The Kingdom of Narasinga) అని విదేశీయ యాత్రికులవృత్తాంతములందు పేరుపడినది విజయనగరమునకూ లిపోకుండ కాపాడి దానినుద్ధరించి పరిరక్షించిన సాళువనరసింహరాయలు తెలుగువాడే పరిపాలకులు తెలుగువారు విజయనగర ఉత్తరదక్షిణ ప్రాంతదక్షిణ దేశీయులందరు కలిసి కట్టినసామ్రాజ్యమయినను క్రమక్రమముగా విజయనగర సైన్యములయందు దండనాయకులలో తెలుగువారిసంఖ్య యధికమైనది రాజ్యతంత్రమును నడపువారిలోకూడ తెలుగువారి సంఖ్య హెచ్చినది ప్రధానదండనాయకులును ప్రధానామాత్యులు వారు, ఇకమిగిలినపదవుల సంగతి ఎత్తుటయేమి? ప్రధానమంత్రాధిపతులు కూడ వారేయైనప్పుడు? నరసానాయకుని కార్యదక్షతను సాళువనరసింహరాయల రాజనీతి నైపుణ్యమును పరికించుచునచ్చి క్రమక్రమముగా దేశ పాలనరీతు లర్థము చేసుకొనుచున్న చిన్నవయసువాడు తనవాతతనువాత మహాప్రధాని పదవినలంకరించిన సాళువతిమ్మరుసయ్యంగారు చిన్నతనమున విద్యాభ్యాసము చేయుచుండిన నాటిమాటలు—"గుత్తియుల్లియునెట చంద్రగిరిలో గూడ పెనుగొండలో హంపిక్షేత్రము నడుమ వేడిరాలు మర్దాడిన తాంబూలపుంగిత్తు లన్నియు నక్కలన్నియు మరపువనున్నవి న్నవి సప్తపుర విజయనగరాధిపుల కొలువులో ఉద్యోగించుచున్న వారినుండి నరసానాయకుడాదరించినాడు కొత్తముం బుద్ధిశాలి అనుకొనడని ఆనాయకునియంచనా తప్పలేదు క్రమక్రమముగా గొప్పగొప్ప పదవుల నాక్రమించి తుదకు నరసానాయకుని కుమారుడు వీరనరసింహరాయలవారి కొలువులో ప్రధానియే అయినాడు నరసానాయకుడు కొంచెము స్వామిభక్తి చూపి సాళువవంశము వారినే సింహాసనముమీద నుంచినను దేశపరిస్థితులను గాంచి వీరనరసింహరాయలు రాజ్యాధికారమును దనహస్తగతము కావించుకొన్నాడు సాళువవంశము నిర్మూలించి తుళువవంశము రాజలక్ష్మీ యాలింగనమున కవతరించినది

వీరనరసింహరాయల పరిపాలనకాలమంతయు యుద్ధమున కోల్పోయినది సామంతులు పొందిన మన్నిలు రాజ్యమును పాలింపవంశమువారినుండి ఒకపంతముగ్రహించిన ఈ వీరనరసింహరాయలకు మనము కప్పములేల చెల్లవలెను, ఎల విధేయులైయుండవలెను యెంచి తిరుగబాటు చేసినారు ఒకవంక ప్రబలమయిన కళింగరాజ్యము ప్రతాపరుద్రదేవుని యనంతరము స్వరాజ్యమును గైకొని వీరరుద్రగజపతి ... ఆక్రమణ ... ప్రయత్నించుచుండెను ... ముప్పటినాలుగు ... ప్రతాపముతో ... కృష్ణాతుంగభద్రానదుల నడుమనుండు దేశమును ... శాపముగా నిచ్చినది ... రాయచూరు దుర్గము ... ప్రభుత్వము ... తుంగభద్రదాటి విజయనగరమును ఆక్రమించుకొని హిందూధర్మమునకు భంగము వాటిల్లజేయునో ఎటుల? విజయనగరరాజ్య పరిస్థితులంత యుత్సాహకరముగ లేవు నిరాశ నిరుత్సాహము తాండవించుచుండినను అవి ధర్మపీఠమునకు చలనము తప్పదాయని ప్రజలు

కించుచుండినకాలమది విద్యారణ్యాదులు లేరు ఇతరపరివ్రాజకాచార్యులు, ఊర్ధ్వ వేదాంతమార్గోపదేశకులగు ఆచార్యస్వాములున్నారు నిజమేకాని ప్రయోజనమేమి? వీరనరసింహరాయలు వ్యాధిపీడితుడై తనచుట్టును కలయజూచినాడు విమత, స్వమత శత్రువర్గము కరవాలములుద్ధతముగ మెరసినవి ఏమియుచేయలేని నిస్సహాయస్థితియైనది అతనిది ప్రధానమాత్యుడు తిమ్మరుసయ్యవారు ప్రక్కనున్నారు వీరనరసింహరాయలు ప్రధానివైపుతిరిగినాడు మాట చెప్పదలచినాడు కంఠము నిరుద్ధమయినది ప్రధాని మహారాయలకుచెవియొగ్గి వంగినాడు చుట్టును శత్రుసమూహము ఏనాటికో ఈవిజయనగరము ఈవీరనరసింహరాయల కాలమున మునిగిపోయినదన్న అపఖ్యాతి వచ్చునా? హిందూసామ్రాజ్యమునకు దిక్కెవరు? ఎందరియాలోచనలు, ఎందరిశౌర్యసాహస ప్రతిభలు—అన్నియు ఏకీభవించ నాతియాశైన ధర్మపీఠమీ విజయనగరసామ్రాజ్యము అట్టిసామ్రాజ్యమునకు వినాశనమా? "మండలికుల పదిమిపట్టవలె, అట్టి ఉదయగిరి కొండవీడులు జయించవలె ఇట్టి రాయచూరు ముదగల్లులు సాధింపవలె—ఇక్కడికను అవిసాధించినప్పుడే నాకుతర్పణములును జలాంజలులును—అప్పుడే నాయాత్మకుశాంతి— ఇక చెప్పవలసినదిలేదు" హంసలేచిపోయినది వీరనరసింహరాయల కడపటిమాటలు— ఉన్నాడు వీరనరసింహరాయలకు తేరాయప్రుమారుడు సాళువతిమ్మరుసయ్యప్రధానికనులు చెమ్మగిల్లనైన చెమ్మగిలలేదు అటు వీరనరసింహరాయలచెప్పిన మరణశాసనవాక్యములు— అయాదేశము అట్టెమ్రోగిన యాచెవి వినుచున్నది తనుతలలో ఆలోచనలుప్పతిల్లినవి అతని ఎయనద్వయము నిరాలోచనముగ ఆగ్రహింపక ముందునకు చూచుచునేయున్నది— విజయనగరసామ్రాజ్య చరితనాటకము— చుట్టునుశత్రువులు— మండలికులసోహరింపులు, కళింగాధిపతుల గజమోంకారములు తుంగభద్రకు ఉత్తరమునుండి హయహేషలు ఆతనిచెవులను చీల్చుచున్నవి శతఘ్నులు పేలుచున్నవి—అంతటి గాఢాంధకారమున లక్ష్యము విజయనగరమే— ఇదియే ఈనాటకమున చివరాంకమా? విద్యారణ్యమహామునీంద్రుల తపశ్శక్తి కోల్పడిపోయినను మహామాత్యుల బుద్ధివైభవముకూడ కోడిగట్టినదా? పంచాంగి శివముకూడ భగ్నమయినదా? లేదా హిందూధర్మమునకు నిలువనీడ? హిందూరాజ్యలక్ష్మికి సౌఖ్యానందప్రదాయకములయిన దినములు గడచినవా? హిందూజాతి— విజయనగర రత్నసింహాసనము నంటిపెట్టుకొనియున్న హిందూజాతికి విలయమేనా? లేదా ఉపాయము? లేదా ప్రతివిధానశేషము? గొప్పగొప్ప సామ్రాజ్యములు నిర్మించిన, పోషించిన ఆంధ్రజను నాలో అంతరించినవా? "లేదులేదు" అని అతనికి వినబడినది ప్రతిధ్వని విజయనగర సామ్రాజ్యమునకు వినాశము లేదు, లేదువినాశము నాశరీరమున ప్రాణము అల్లాడునంతకాలము హిందూధర్మపీఠమునకు చలనములేదు అని అప్రయత్నముగ సాళువతిమ్మరుసయ్య మహాప్రధానిహస్తము అతనిఖడ్గము పైబడినది— ఆ కలభగ్నమైనది, అతనికి తెలివికలిగినది అచ్చటనున్నది వీరనరసింహరాయల పాదుకలపై విజయనగరసామ్రాజ్యము చిరస్థాయియగుగాకయని ఉచ్చరించినాడు దశలువారలుమ్రోగినవి— విజయనగరసామ్రాజ్యము చిరస్థాయియగుగాకయని

ప్రతిభావంతుడైన తిమ్మరుసయ్య ప్రధాని విద్యానగరరత్నసింహాసనము నశ్రీమన్మహారాజాధిరాజరాజపరమేశ్వరశ్రీకృష్ణదేవరాయలవారిని కూర్చుండబెట్టి శ్రీవీరనరసింహరాయలవారి యాదేశమును జరిపి విజయఖడ్గము నతనికందిచ్చి శిరమున దివ్యమణిమయాంచితమైన కిరీటమునుంచినాడు దేశకాల పరిస్థితులను దెలిసినవారు ఆయానియోగములవారు ఆనాటికి—తిమ్మరుసయ్యను కృష్ణదేవరాయలు అప్పాయనుచు పేరుగొనుచు శిరమువంచినాడు ఇరువదియేండ్ల ఉడుకురక్తపు కృష్ణదేవరాయలు అప్పాజీ యాశీర్వదించుచుండగా విజయనగరమున మంగళతూర్యారావములు చెలరేగినవి కోటవెలుపల రణదుందుభులు మ్రోతపెట్టినవి నాడే మొదలు కృష్ణదేవరాయల మహాజైత్రయాత్ర సన్నాహము విజయదశమి నిశమీవృక్షమును పూజించి కృష్ణదేవరాయలు విద్యానగరమువెలుపట వెలిగుదారములుఏర్పరించినాడు ధర్మరాజువలె నిలుపవలె విద్యానగరమును కాపాడవలె అను సైనికులనినాదములు రోదసినంటినవి కృష్ణదేవ మహారాయలకిక నేమి కొదువ— అక్రితేము దినము రాత్రియేగా విన్నవీయుప్రభుని— కొండవీడువుండేరా కొండపల్లి నుండేరా కావరియెవ్వడు నాపనువస్తే కటకంబాకామండేరా? ఇక నేమికొదువ, ప్రజలలో ఉత్సాహము పొంగిపొరలినది విజయమొందెదవు స్వరమొందెదవు అని వీరులు పరాక్రమించినారు వాహినులు పొంగినవి కృష్ణదేవరాయల ఉద్రేకయాత్రాటోపమునకు భూమియే భయకంపితమైనదేమో మనకెవ్వరు చెప్పగలవారెవ్వరు? ఇటువంటి వీరగర్భిణుల శౌర్యసంపద అప్పాజీ ప్రతిభావిశేషము తనపడుచుండనపుడు ఉమటు— కృష్ణరాయలకిన్ని కలిసివచ్చినవి ఇక నపజయమెక్కడ కృష్ణదేవమహారాయలకు? మెట్టినదుర్గమునెల్ల మెట్టగించి కైచినాడతడు పట్టినదుర్గమునెల్ల భగ్నపరచినాడు బలిదర్పములుడుపి ఎదిర్చి నిలచిన ప్రతిశత్రువుపట్టి పల్లార్చినాడు లేదు అపజయమన్నది లేదు ఓటమియన్నది విజయనగర సైన్యములకని యెటులగాని కూయుటకుదిక్కు—లకుకూడ గొంతుకలువచ్చినవి విచిత్రముకదా కృష్ణదేవరాయల విజయధాటి సమాటీకనము! ఈమండలికులు సాధింపబడినారు ఈకోటలు సాధింపబడినవనిఅని వేర్వేర చెప్పదలపేరులవర్ణించిచెప్పుట యెందులకు? సాధింపకానిమండలికులు, భగ్నములుకాని దుర్గములుండినవకదా? కృష్ణదేవరాయల ప్రతాపవహ్ని తాలుకొల్లను దరగ్రుడికలదాకి తీండ్రించు నకిలోహమునకెచ్చునయిలయందే

మరికొండవీడెక్కి మారెక్కినవలియైన
యుదయగిరి మ్రుచ్చుటాకంటేరాకె
నటుపొగితిమ్మిలో జంగడిలోకింపగొని
గోవడితిర్పి గొట్టాడదగిదె
కనకగిరిమ్రుచ్చి గరభ గౌతమ్రాచి
నవులవా హాట్టున్నరవులకొనిదిదె
మాడెమలప్రకల్పె కోడైదాడిమనియొవర్కై
గటికీపురిగాల్చె గజరాజ గళిగి పరవ
దోకచిచ్చుటవార యుమ్మరతిగృష్ణ
రాయబాహుప్రతాప జాగ్రన్మహాగ్ని

అని రాయలవారియాస్థాన కవీశ్వరుడయిన పెద్దరాజుగారు వర్ణించినవర్ణన చాలు కృష్ణరాయమహారాయలవారి విజయములను దెలుపుటకు

సామాన్యుడు కాడు కృష్ణదేవరాయలు నుహావీరాగ్రణుడు కాల ప్రపంచమునందు పేర్కొనదగిన, గణింపదగిన మహాయోధానుయోధులలోనొకడు కృష్ణదేవరాయలు సాటిచెప్పవలసిన అలెగ్జాండరుచక్రవర్తితో సరిపోల్చదగినవాడు కాని అలెగ్జాండరును గురించి మనవారికి తెలిసినంతగా కృష్ణదేవరాయలను గురించి తెలియదు ఇదిమనకు అవమానకరము కదా? అలెగ్జాండరుచరిత్రము వ్రాసిపెట్టుటకతనికి యవన (Ionian) చరిత్రకారులుండి యతనికీర్తిని శాశ్వతముగనిలుచునట్లు చేసినారు మనదౌర్భాగ్యవశమున కృష్ణదేవరాయల చంద్రికలను దశదిశల నలుపెట్టుటకెవ్వరును లేకపోయిరి జగదేకవీరుడైన కృష్ణదేవరాయలు నెపోలియనుతో సాటిచెప్పదగిన కృష్ణదేవరాయలు తుదకుప్రపంచవీరులలో నొక్కడుకాడుకదా తుదకు భారతీయ వీరులలో నొక్కడులేడుకదా, తుదకు ఆంధ్రీయ వీరులలోకూడ నొక్కడు లేడు ఆసేతుహిమాచలము గల భారతవర్షమున కృష్ణదేవరాయల ప్రజ్ఞావిశేషములనుగురించి, యుద్ధవిద్యాకౌశలమును గురించి యెరింగినవారెందరున్నారు? అల్పదేశ్యులో విద్యానగరమునేలిన యొకరాజు అంతే అందరురాజులలో నతడొకడు ఇంతవరకే మనకిరము చేసికొన్నది కృష్ణదేవరాయలనుగురించి కాని యాతడు సాధించినదుర్గములన, సంపాదించిన విజయమును జాగ్రత, బరిశీలనగ విన్నచో కృష్ణదేవరాయలు ఎంతటియతిలోకవీరుడని ఆశ్చర్యముగ తలపంకింపవలసివచ్చును విజయనగరసామ్రాజ్యము నేలినవారి చిత్రపటమును సాలవంతయు గతుడిచి చెరిగివేయ నెంతప్రయత్నించినను చెరిగిపోవనిదికృష్ణదేవరాయల చిత్రము

రాజ్యమునకు వచ్చినవెంటనే దక్షిణమున విజయనగరసింహాసనమున లక్ష్యముచేసి తలయెత్తి తిరుగబాటులు కావించిన మండలికులవంకకు ముందునాకంటెను ఈయొక్క— దక్షిణదిగ్విజయయాత్రయందే కృష్ణదేవరాయల సాహసము పటుతర నిపుణయొడ ఔదార్యము వన్నెయెక్కినవి కృష్ణదేవరాయలెట్టివాడో యెన్నిఎనవి వీర్యవ్రతని శివసముద్రము దికి శివసముద్రము నక్కావేరినది మహాపరిఖగలదుర్గమయినవానికొక్కన అదుర్గమును సాధించి యలజేశాడు కృష్ణదేవరాయలు కావేరీనది పొంగి తుంగరెంగిపోయి త్రొక్కితుర్రింతకొట్టుచుండినసమయమది కార్యనాదుస్వాతంత్ర్యమయినది నదివలయందున్న యానదినుత్తరించి

౧౫ వ పేజి చూడుము

సికిందరాబాదు

హిజ్‌మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

తగ్గింపు ధరలు



పేరు	మాడల్ నంబరు	మొదటివెల	తగ్గింపువెల
పోర్టబుల్	౧౦౨	రు ౧౦౦ లు	రు ౮౦ లు
రంగుల గోష్పగ కప్పగలది	,,	,, ౧౧౦ ,,	౯౦ ,,
మంచి కేబినెట్	,,	,, ౧౧౦ ,,	౧౦౦

ఇన్నిరకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును.
స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు

బి. జి. భిమల్లి
జాంబాగు, హైదరాబాదు దక్కన్.



ఈపత్రికలో అవకాశము ఎక్కువలేనందువలనను, వచ్చినజాబులుకూడ అనవసరదీర్ఘములుగ నున్నందువలనను వానిని సంక్షేపముగ చేసి క్రింద ప్రకటించుచున్నాము.

గో. ప. సం

బస్సులసమ్మెవల్ల ప్రజలకష్టములు

ఒకరు మాకు పంపినలేఖలో బస్సులసమ్మెవల్ల ప్రజలకు కలుగుచున్న కష్టములనుగూర్చి మొఱపెట్టుకొనినారు. రజతోత్సవ సమయమునసే ఈసమ్మెయు దాపురించినందున రజతోత్సవవిశేషములను చూడదలచువారలకు చాల కష్టముగనున్నదని అతడనుచున్నాడు. ౧౭ ఫర్వరి ౧౯౩౭ ఘ. శనివారమునాడు రజతోత్సవవిశేషములచూడదలచి టూరింగుకారుకై పోగా అంతకుముందు ౧౦-౧౨ రోజులనుండి యీ సమ్మె జరుగుచున్నందువలన టూరింగు కారు చిక్కలేదట. కనుక టాంగాలో పోవ లసివచ్చెను. బండి ౧ కి రూ ౧౪ చొప్పున ౩ టిని ఏర్పాటుచేసుకొని బాగెఅమ్మా, వయాపూలు, చార్మినార్ లను చూడివచ్చుటకు బయలుదేరిరి బాగెఅమ్మానుండి తిరిగివచ్చునప్పు డొకసారియు, చార్మినారుచూచి తిరిగివచ్చునప్పుడొకసారియు పోలీసువారలు అన్నిరాకపోకలను ఆపియుంచుట తటస్థించెను. టూరింగుకారులైనచో ఈఆలస్యమువలన రెంటిగంటలకే కుండ తర్వాత ఇల్లుచేర్చియుండును. కాని టాంగాయగుటచే సాయంకాలము ఇంటివద్ద ౭ గంటలకు బయలుదేరినదిరిగి ఇల్లుచేరువరకురాత్రి ౧౦½ గంటలయ్యెను. ఈఆలస్యమునకుతోడు టాంగావాడు మొదటఏర్పరచుకొనిన మూడు రూపాయలు చాలవని ఇంకొకరూపాయ అదనముగకోరెను. దీనిపై వాదవివాదములు జరిగెనట. టూరింగుకారులసమ్మె లేకుండినచో ఈ వాదవివాదములు తప్పిపోయియుండునుగదా! యని విలేఖరి అనుకొనుచున్నాడు. ఈవిలేఖరి మిత్రుడు మరియొకరును అస్వస్థతపడియుండిరట. ఇంతేగాను విలేఖరిమిత్రుల బంధువొకడు ఆసుపత్రిలో చనిపోగా, శవమును స్వగ్రామమునకు చేర్చుటకు ఒక్కలారీయైనను దొరకలేదు- ఎవరితో సొంతముల్లారీని కుదుర్చుకొనుటకు ముందుగాపోయి పోలీసువారిఅనుజ్ఞపొందుటకుఆలస్యమాయెను. ఈలోగా లారీవాడు మరెక్కడికోపోయెను. ఇక రెండవలారీ కుదుర్చుకొనగా, నెంబరువేరగుటచే మరల వేరేఅనుజ్ఞపొందవలసియుండెను. ఇట్లె న్నోతిప్పలుపడగా అనుజ్ఞదొరకెను ఇట్లు రాత్రి రెండుగంటలకు చావుజరిగియుండ శవమును మరునాడుసాయంకాలము ౫ గంటలకు తీసికొని ఊరుచేరువరకు సుమారు ౧౦ గంటలాయెనట.

ఇట్టి చిల్లరపను లెన్నియో టూరింగుకారులవలన వెళ్లునవి సర్కారుబస్సులకుఅనుకూలము కావనియు, అందుచే టూరింగుకారులసమ్మెవలన కష్టము కలుగుచున్నదనియు ప్రజలు ఒక బహిరంగసభచేసి ఆలోచించి ఈకష్టములను ప్రభుత్వమువారికి తెలిపి శాంతిపొందవలెననియు విలేఖరి కోరుచున్నాడు

ఆరుట్ల శ్రీ హనుమదాంధ్ర గ్రంధాలయ వార్షికోత్సవము

(ప్రత్యేక విలేఖరి)

ఆరుట్ల ౧౮-౨-౩౭:

ఈగ్రామమునందు స్థాపితమైన శ్రీ హనుమదాంధ్రగ్రంథాలయ ద్వాదశ వార్షికోత్సవము ది.౧౧-౨-౧౯౩౭ ఫసలి శుక్రవారమునాడు ఉదయమునందు జయప్రదముగా జరిగినది. వార్షికసభాధ్యక్షులుగా ఎన్నుకోబడిన రాజా బాగాయతి శ్రీనివాసరావు బి.ఏ. గారును, కొండా వేంకటరంగారెడ్డి ఎం. ఎల్. సి. గారును, రాజా అక్కినేపల్లి జానకిరామరావుజాగీర్దారు గారును మొదలగుపెద్దలు గురువారముసాయంకాలమునకే ఆరుట్లకువిచ్చేసియుండిరి. వీరికివారలు ఘనమైనస్వాగతమొసంగి మేళ తాళములతో, సుమారు మూడువేలమందిజనులసంతోష కోలాహలముతో అధ్యక్షులవారిని ఊరేగించుచువిడిదికి తీసికొనిపోయిరి. ఆరాత్రి యేరెండుగంటలలో ఉన్నవ వేంకట్రామయ్యగారును, మరికొందరుపెద్దలను ఆరుట్లకుదయచేసిరి. వచ్చినయతిథులకందరకును శ్రీరాజా మంగిశేషగిరిరావుబహద్దరు జాగీర్దారుగారి భవనమున విడుదులు ఏర్పాటుచేయబడెను. ఆతిథ్యకార్యమును ఆరుట్ల జాగీర్దారుశ్రీమంగి శేషగిరిరావుగారు వహించిరి. శ్రీవారి నాయబులగు శ్రీయుత రామచంద్రారెడ్డిగారు మిగులసమర్థతతో, ప్రేమతో, అభిమానముతో నా కార్యమును ప్రశంసనీయముగ నెరవేర్చిరి.

ఉత్సవపు శుక్రవారముదయము ౯ గంటలకు గ్రంథాలయమువద్ద సమావేశమయ్యెను, ప్రదేశమంతయు పతాకాదికములతో చక్కగ నలంకరింపబడెను. శ్రీయుత నారాయణరెడ్డిగారి నాయకత్వముక్రింద బాలభటులు బారులుతీర్చి వెంటరానధ్యక్షులవారు ఊరేగింపుతో మంగళవాద్యములతో అధ్యక్షులవారు సభకువిచ్చేసిరి. శ్రీయుత ఉ. వేంకటరామయ్యగారు ప్రతిపాదించగా శ్రీయుత అ. జానకిరామరావుగారాపోదించగా శ్రీబాగాయతి శ్రీనివాసరావుబి.ఏ. గారధ్యక్షపీఠము నలంకరించి కార్యక్రమము నారంభించిరి. బాలభటులును, శ్రీయుత కృష్ణమూర్తిగారును శ్రావ్యముగ ప్రార్థనగావించిరి.

తరువాత ఆరుట్లపౌరులపక్షమున శ్రీయుత ఉ. వేంకటరామయ్యగారు, శ్రీయుత కొండా వేంకటరంగారెడ్డిగారికి స్వాగతముచెప్పి సన్మానపత్రము సమర్పించిరి. శ్రీరంగారెడ్డిగారు సముచితోక్తులతో ప్రత్యుత్తరమొసంగిరి. పిమ్మట శ్రీయుత నారాయణరెడ్డిగారు గ్రంథాలయ పక్షమువనందరకు స్వాగతము చెప్పుచు నుపన్యసించిరి. అనంతరము అధ్యక్షులవారు కరతాళధ్వనులమధ్య లేచి తమఅధ్యక్షోపన్యాసమును ఉరుదులో నొసంగిరి. దానిని తెలుగులో అక్కినేపల్లి జానకిరామారావుగారును చదివివినిపించిరి. అధ్యక్షులవారియుపన్యాసము విపులమై గ్రంథాలయోద్దేశ్యములను, వాని లాభములను, వానినిర్వహపద్ధతులను చక్కగవివరించుచు ప్రబోధకమన్వితముగనుండెను. అధ్యక్షోపన్యాసము యొక్క ముద్రితప్రతులు పంచిపెట్టబడెను. పింజమూరి గోవిందరావుగారు వార్షికనివేదికను చదివిరి. శ్రీయుతులు శ్యామరావుగారు మద్యపానవిరసనమునుగూర్చియు, సురవరం ప్రతాపరెడ్డిగారు విజ్ఞానాభివృద్ధినిగూర్చియు, నారాయణరెడ్డిగారు హరిజనోద్యమ సుఫలితములనుగూర్చియు, రావి. నారాయణరెడ్డిగారు ప్రజలఆర్థికసమస్యలనుగూర్చియు, నందగిరి వేంకటరావు, బి.ఏ. ఎల్ ఎల్.బి. గారు గ్రంథాలయమునుగూర్చియు ప్రసంగించి ప్రబోధముగావించిరి. శేషాచార్యులుగారు కవితాగానములుగావించిరి. గ్రంథాలయస్థాపకులగు వేంకటరామయ్యగారు అందరకువందనములుసమర్పించిరి. హైద్రాబాదువారితరపున వడ్లకొండనరసింహారావుగారు, గ్రంథాలయమువారికిని, జాగీర్దారు గారికిని చక్కనియాతిథేయసత్కారములు చేసినందులకు వందనములుసమర్పించిరి.

సుమారు ౧౨ గంటలకు జయజయధ్వానములతో సభవిరమింపబడెను

స్త్రీలసభ

గ్రంథాలయవార్షికోత్సవ సందర్భమున ప్రత్యేకము స్త్రీలకొరకు గ్రంథాలయ భవనమున నొకసభసమావేశమయ్యెను. శ్రీమతిపింజమూరి జానకమ్మగారు సభాధ్యక్షతవహించిరి. సుమారు యూనువందలమంది నారీమణులువిచ్చేసియుండిరి. బాలికలు గానముచేసిరి. అధ్యక్షురాలును, శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారును, శ్రీమతి ఉన్నవ సుగుణావతీబాయిగారును స్త్రీలకవసరములగు పెక్కువిషయములనుగూర్చి యుపన్యసించిరి. సభ ౫గంటలకు విరమింపబడెను.

బాలభటుల యాటలు

శుక్రవారము సాయంకాలము ౫ గంటలనుండి బాలభటులకోలాటము, భజన, వ్యాయామప్రదర్శనములుజరిగెను. స్త్రీలు పురుషులు సభాంగణమునందు క్రిక్కిరిసియుండిరి. సభ్యులపక్షమున నందగిరివేంకట్రావుగారు యువకుల నభ్రప్రశంసించుచు ప్రోత్సాహకరముగ మాటాడిరి.

రాచకొండ యాత్ర

(౧౨ ౪-౧౯౩౭ శనివారము)

ఈనాడుదయమున హైద్రాబాదునుండి విచ్చేసినపెద్దమనుషులు ౧౫గురు సుప్రసిద్ధచారిత్రకస్థలమగు రాచకొండదుర్గము దర్శించుటకు వెళ్లిరి. శ్రీయుత రామచంద్రారెడ్డిగారు వీరికన్ని సౌకర్యములకలిగించిరి. పురజనులును, బాలభటులును అందరుకలిసి ౩౦మందిజనముండిరి. వీరందరును దుర్గమునవీక్షించి పది గంటలసమయమునకు క్రిందికి వచ్చువరకు రామచంద్రారెడ్డిగారు యాత్రికులకు తేనీరు, లడ్డూలు, పూరీలు సిద్ధముగనుంచిరి. అచ్చట అస్వాయనముగ ప్రాతఃకాలపు విందుగుడిచి, సెలయేటినీరుత్రావి జడ్లపైనెక్కి సంతోషాలాపములతో సుమారుపగలు ౧గంటకుఆరుట్లకువచ్చిరి.

రజతోత్సవ సభ

ఆసాయంకాలము ౫గంటలకుగ్రంథాలయ భవనములో శ్రీశ్రీ నిజాము ప్రభువువారి రజతోత్సవసందర్భమున సభసమావేశమయ్యెను. శ్రీయుత రామచంద్రారెడ్డిగారధ్యక్షతవహించిరి. శ్రీయుత కృష్ణమూర్తిగారు ప్రార్థనగావించిరి- శ్రీయుతులు వ-సుబ్బారావు ఎం-ఏ- ఎల్-టి గారు ఆ- వీరభద్రరావుగారు వాపిరెడ్డిగారు ఉ- వేంకటరామయ్యగారును, శ్రీప్రభువుగారి గుణగణములనుగూర్చియు రజతోత్సవ యుద్దేశమునుగూర్చియు, శ్రీవారిపరిపాలనా లాభములనుగూర్చియు, ప్రజలకర్తవ్యములనుగూర్చియు చక్కగమాటాడిరి- శ్రీమాన్ శేషాచార్యులు వారు పద్యములుచదివిరి- ఈక్రింది తీర్మానము ఏకగ్రీవముగ నంగీకరింపబడెను:—

"హైదరాబాదు, బరారు నిజాం ప్రభువరేణ్యులగు హిజ్ఎగ్జాల్టెడు హైనెస్ నవాబ్ సర్ మీరు ఉస్మానలీ ఖాన్ బహద్దరువారి సత్పరిపాలనము ఇరువదియైదుసంవత్సరములనుండిని రాఘాటముగ, జయప్రదముగసాగి, ఏతత్ చిహ్నముగా నేడురజతోత్సవము జరుగుచున్నందులకు ఆరుట్లపౌరులు తమసంతోషమును తమ రాజభక్తిని ప్రకటించుచున్నారు-"

"శ్రీశ్రీశ్రీ నవాబుసర్ మీరుఉస్మానలీఖాన్ బహద్దరువారికిని, శ్రీరాజకుటుంబమునకును ఆయురారోగ్యభాగ్యములను ప్రసాదించు గాకయని పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు-"

ఊరేగింపు

తరువాత గ్రంథాలయభవనమునుండిగొప్ప యూరేగింపు బయలుదేరెను- ఉత్సవమునందు జనులందరును చేరియుండిరి- మేళతాళములతో నూరంతయుతిరుగుచు, మధ్యమధ్య శ్రీనిజాము ప్రభువువారి రజతోత్సవవిషయమును వివరించుచు సుమారు రాత్రి౧౦గంటలకు ఊరేగింపు సమాప్తము చేయబడెను-

నాటక ప్రదర్శనము

౧౦-౨-౧౯౩౭ నాటిరాత్రి స్థానిక హరిజనులు ప్రహ్లాదనాటకము నాడిరి- పాత్రధారుల వేషభాషలు, అభినయము ప్రశంసనీయముగానుండెను- ముఖ్యముగా లీలావతిపాత్రనునటించిన యువకుడును, ప్రహ్లాదవేషమును వేసినబాలుడును తమపాత్రలను చక్కగ నిర్వహించి సభ్యులనానందపరచిరి-

ముగింపు

మొత్తముమీద నీరెండురోజుల కార్యక్రమము జనులయందు నూతనోత్తేజమును గలిగించినదనుటకు సందేహము లేదు- బాలభటులు వినయసౌశీల్యములతో తమపనిని ఓపికతోనిర్వహించి, ప్రజాసేవా పరాయణత్వమును చక్కగజూపిరి- జాగీర్దారుగారి నాయబులగు శ్రీయుత రామచంద్రారెడ్డిగారొనర్చిన యాతిథేయసత్కారములును, కార్యనిర్వహణ కౌశలమును ప్రశంసాపాత్రములుగా నుండెను-

---

హత్యలు

మెదకు; ఫర్వరి ౧౫:—

సిద్దిపేట తాలూకాలోని ఘన్ పూరాఅను జాగీరుగ్రామములో ఈవారములోఒకవడ్డెరవానినెవరో హత్యగావించినారు. హంతకునికొరకు పోలీసులు వెదకుచున్నారు.

సిద్దిపేట తాలూకాలోని చంద్రపురముఅను గ్రామపుస్త్రీ నొకతెను ఎవరో ఆమెవస్తువులు, రూపాయలుహరించి హత్యగావించినవార్త ఇదివరలోవచ్చియుండెను. అప్పటినుండి పోలీసువారు హంతకులజాడలు దీయు ప్రయత్నములు చేయుచునేయుండిరి. తత్ఫలితముగ హంతకుడు తానపహరించినవస్తు, ద్రవ్యములతో ఈవార్తజరిగిన నెలరోజులకు పోలీసువశమైనాడు. ఇతనిని న్యాయస్థానములో పోలీసుపక్షమున చాలానుచేయుచున్నారు.

పోలీసుకార్యాలయములో గంటకొట్టుటలేదు

సిద్దిపేట, ఫర్వరి ౧౫:—

ఈగ్రామముతాలూకా అధికారిగారి ప్రభుత్వ [illegible] గా చేయుచున్నది. పో [illegible] బాగుగా చేయుచున్నది. కొనిపోత్రి [illegible] లో మొదట నెలప్రకారము గంటలు కొట్టుచుండెడిది. అగంటలను [illegible] గ్రామజనులు తమదినచర్యలను నడుపుచుండువారు. కొనిచాలారోజులనుండి ఆగంట కొట్టుట ఆపె [illegible]. కారణమగో చరమే

నిజాం రాష్ట్రములో రజతోత్సవ వైభవములు

హనుమకొండ

[విలేఖరి]

౧౭-౨-౧౯౩౭ —

ప్రభువుగారి రజతోత్సవసందర్భములో హిందూ, ముసల్మాను, క్రైస్తవ ప్రజలందరు సమానమైన శ్రద్ధతో ప్రభువుగారు ఆరోగ్యైశ్వర్యాభివృద్ధి కలిగి చిరకాలము పరిపాలించవలెనని తమతమ ప్రార్థనామందిరాలలో ప్రార్థనలు చేసిరి. ఊరంతా గొప్ప మెంటపాలు, తోరణాలు, జెండాలు, దీపాలతోను ఉండాలతోనూ అలంకరించడ్డాయి. ఈనాటి ... బ్రాహ్మణులు ... బీదలకు ధర్మాపేటల అన్నదానం చేశారు. ఈసందర్భంలో ఎక్కడ చూచినా ఎవరిని ... ఆహ్వానించి ... డిండి ఖైదులకు దాదాపాయి ఇట్టి తొగారు భోజనాలు పెట్టించారు. శ్రీ ... రాజేశ్వరరావుగారు మతెవాడలోనూ, ఇక్కడ వనూచాలా మంది బీదలకు వస్త్రదానాలుచేసి, బియ్యంపంచిపెట్టి వేనోళ్ల శ్లాఘింపబడ్డారు ఇక్కడ మత వాడలో రోగులకందరికి ఫలాలు పంచిపెట్టబడ్డాయి.

జోగిపేట

[ఒకవిలేఖరి]

జోగిపేట ౧౬-౨-౧౯౩౭ —

మాఘశు॥ ౩ మొదలు శు॥ ౬ పర్యంతము శ్రీప్రభువర్యుల పంచవింశద్వత్సర పరిపాలనసందర్భికోత్సవములు, పౌరులు, వర్తకులు అత్యుత్సాహముతో పాల్గొని విజయవంతముగా నెరవేర్చిరి. పురమునందలి ప్రతిమూలను వివిధవర్ణపతాకములచే కదళీఖర్జూరపత్రములచే సహకారపత్ర తోరణములచే అలంకరించిరి రాత్రివేళ ప్రతిమూలను అధికారులభవనములు, రాజకీయకార్యాలయములు దీపావళివలె దీపములవెలిగించి యానందప్రదర్శనము గావింపబడినది. దీనికొరకత్యంతశ్రద్ధతో ... నిచేసి తమరాజభక్తిని గన్పరచినయుత్సాహులెల్లరు ప్రశంసార్హులు.

కొండుర్గు

[స్వకీయవిలేఖరి]

మహబూబ్ నగరము ౧౯-౨-౧౯౩౭ —

గతశనివారము ౧౩-౨-౧౯౩౭ నుండి మన హైదరాబాదు బరారునిజాముయగు నవాబ్ సర్ మీర్ ఉస్మానలీఖాన్ బహద్దరు గారి ౨౫ సంవత్సరపరిపాలన రజతోత్సవవైభవములు అగ్రగణ్యాదరభరితమై ఎచటజూచినను ప్రభువు నెడ అపరిమితసంతోషములో పండుగననుభవించుచున్నారు పాఠశాలలో ఒడిబాలురకు ఆనందమైన మధురవస్తువులు పంచబడెను ఆంధ్రబాలికల పాఠశాలలో లడ్డుమిఠాయిలు గాక శ్రీ లక్ష్మమ్మపంతులమ్మ బీదబాలికలకు వస్త్రములిచ్చి మనరాజాగారు చాలకాలము జీవించుగాకయని ప్రార్థనలు చేసిరి

శంకరంపేట

[విలేఖరి]

శంకరంపేట, ౧౭-౨-౧౯౩౭, —

శ్రీనిజాంప్రభువుగారి రజతోత్సవముగావించిరి మొదటిరోజు ౧౨వ తేదిన మాగ్రామవాసులందరుకలిసి సుమారు ౩౦౦ బీదజనులకన్నదానమొసగిరి- ఇదేసమయమున శ్రీనిజాం ప్రభువుగారిఫోటోకు పుష్పమాలవేసిరి- పోలీసువారలు వారినిబంధనప్రకారము సలాముని చ్చిరి- తుపాకులు కాల్చిరి-

సాయంకాలభవనము ముందు ప్రాంతమునదీపోత్సవముగావించిరి- గ్రామవాసులందరు నేతెంచియుండిరి- బాలురచేత ప్రభువుగారికినాయురారోగ్యాభివృద్ధికై ప్రార్థన చేయబడినది-

మాడవరోజు ౧౭వ తేదిన ఉదయము ... గంటలకు ... ప్రార్థన చేయుచు ... తర్వాత ... చేరినమతస్థు రజతోత్సవసభ

యమును తెల్యపఱచుచు మనప్రభువుగారి యిరువదియైదువత్సరముల పరిపాలనకాలములో నెన్నవిధములనభివృద్ధిగాంచినదో వచనిని ఆందరకును బాగాతెల్పఱచిరి- పై సభయందే వెంకట రావు ... ఓ. వి. ఆర్. శర్మగారు తెనుగులోనందరకు విశదముగా తెల్పుచుండిరి-

ఈహిందూబాలికా పాఠశాలలో ౧౨౧ తేది సాయంకాలము ౪ గంటలకు ఉపాధ్యాయిని యగు చెలి. సన్మగారు ముఖ్యులగువారినందరిని యాహ్వానించిరి- బాలికలచే ప్రభువుగారికి నాయురారోగ్యాభివృద్ధికై ప్రార్థన చేయబడినది-

— —

సుధిరతాలుకాలోగల తల్లాడ, మల్లవరంలో రజతోత్సవము మహావైభవముగా జరిగినది

బూర్గుంపాడు

[స్వకీయవిలేఖరి]

బూర్గుంపాడు ౧౫-౨-౧౯౩౭

ఇచ్చట జాల్సా తహశ్శీలుదారుసా॥ గారి యాధిపత్యమున ఈమహోత్సవము అత్యంతవైభవముతో జరుపబడినది ౧౨వ తేదీఉదయం మసీదులందును, దేవాలయములోను దైవప్రార్థనములు చేయబడినవి, చక్కగా నలంకరింపబడిన జాల్సా తహశ్శీలుకచ్చేరి యావరణములో యావన్మందిజాల్సా, సంస్థానఉద్యోగస్థులు, ప్రజలు సమావేశమైరి-పోలీసు కవాతుచేయబడి, రాజభక్తిగీతము పాడబడినది బాలాభటులు చక్కగా ప్రభువుగారిబాటను పాడిరి-గౌరవార్థము తుపాకులు పేల్చబడినవి జనాబు మహమ్మదుహాఫీజ ముజఫర్ సా॥వకీలుగారు, ఉర్దూలో ప్రకటింపబడినసందేశమును, జనాబు నాజరుసా॥ తాలీమాతు సమస్తాజ్ఞా గారు తెలుగులో నున్న సందేశమును చదివిరి-పిమ్మట మేళతాళములతో బ్యాండువాద్యములతో సిల్వరుజూబిలీను బారక్ పతాకములతో, జెండాలతో, అధికారులు,విద్యార్థులు బాలభటులు పురవీధులగుండా ఊరేగింపుటుత్సవముజర్పించిరి-సర్కారీ మదరసాలో బాలురకు మిఠాయిపంచిపెట్టబడినది-

భద్రాచలదేవస్థానములోకూడ దేవల్ ఆమీనుసా॥గారి ప్రోత్సాహమున, అభిషేకములు, భోగములు జరుపబడి సందేశము చదువబడినది

ఇక్కడ ఈమహోత్సవము దిగ్విజయముగా జర్పించుటకు జాల్సా తహశ్శీలుదారుసా॥గారు చేసిన ప్రయత్నములను తక్కిన యధికారులు మిక్కిలి ప్రశంసనీయులు

మనప్రభువువారి సిల్వరుజూబిలీమహోత్సవసంతోషార్థము రజతాంకితసంస్థానము వారు కూడికొని ... నుండి పేదలకు ఆఖండము అన్నదానము చేయబడినది శ్రీదుర్గాబాయి ... దరగా రుబస్తాదియ్యమును పేదలకుపర్ణము చేసిరి కొంతమందికి వస్త్రములుకూడ పంచిపెట్టబడినవి

పాల్వంచ, దంతులబోరు మున్నగు గ్రామాదులందుకూడ నీ యుత్సవము జర్గినట్లు తెలియుచున్నది

మహాదేవపురము

[విలేఖరి]

మహాదేవపురము దిగ౪-౨-౩౭

మహాఘనతవహించిన శ్రీప్రభువుగారి రజతోత్సవము నీగ్రామమునందలి, పాఠశాలయందు ఉపాధ్యాయులగు డి భిక్ష్మయ్యగారిచే జయప్రదముగా జరుపబడినది-పాఠశాలకు ప్రక్కగానున్న ఖాళీస్థలమునందు కన్నులపండువుగా జూబిలీహాలునిర్మింపబడినది- పగలురెండు ఘంటలవేళనుంచి బ్యాండువాయిద్యముతో ఒకవిద్యార్థి యాశ్వారూఢుడై పతాకనుత్తుంగముగ నెగురవైచుచు బయలుదేరి గ్రామమంతయు నూరేగింపుజరిపిరి-ఊరేగింపుపూర్తియయిన పిమ్మట జూబిలీహాలుయొద్ద పతాక ప్రతిష్ఠాపన జరిపిరి-తరువాతవిద్యార్థులకు సుమారు నాలుగు రూపాయిలఖరీదుగల వస్తువులు పంచిపెట్టనైనది-రాత్రి౯గంటలకు జూబిలీహాలునందు దీపోత్సవముజరిపిరి-విద్యార్థులందరును బారులు దీర్చి నిలచి "షాహె ఉస్మాన్ జిందాబాద్" "షాహె ఉస్మాన్ జిందాబాద్" అనుప్రభువిజయ నినాదముల నుచ్చైస్వరములతో గ్రామమును ప్రతిధ్వనింపజేసిరి-

పాల్వంచ

[విలేఖరి]

పాల్వంచ ౧౫-౨-౧౯౩౭

ఇచ్చట ౧౨వ తేదినాడు మహాఘనతవహించిన శ్రీనిజాంప్రభువువారి రజతోత్సవవైభవము గా జరుపబడెను- మిఠాయి పండ్లు నగరాలవారికి గాపంచిపెట్టబడెను నరసింహ వేంకటరామన్న శ్రీ వారి రావుగారు పేదలకున్నదానము ఒసర్చిరి- రాజాగారిపేరుమీద వీరప్రభ్వమాతుని మనశతకలశిర భోజనము దొరకనదని పేదలు ... ఏ దినానికార్యక్రమమంతయు యథావిధి నిర్వర్తింపబడెను-

కొప్పోలు

[విలేఖరి]

కొప్పోలు ౧౨-౨-౧౯౩౭

నేడు ౧౨వ వర్ధంతి సట ౧౩౪౬ ఫసలీ ఉదయమున నే గ్రామమంతయు పచ్చని తోరణములచేతను జండాలచేతను అలంకరింపబడెను- గ్రామప్రజలందరును జాతిమతభేదములేక మరా రాజశ్రీ వేనేపల్లి నరసింహారావు దేశముఖుగారి యాజమాన్యమున శ్రీవారిబంగాళానుండి స్థానిక ప్రధానోపాధ్యాయులగు మిస్టర్ అకుమల రామనరసయ్య మొదలగువారు బాజాభజంత్రీలు మేళతాళములతో ఉత్సవరూపమున అమితోల్లాసము, ఆనందముతో బయలుదేరి పాఠశాలయొక్క క్రీడారంగమునకుమిరూడి సాహీపతాకము నుస్థాపించిరి ప్రజలందరు పతాకచ్ఛాయననిలుచుండి మొదటనూ ప్రార్థన విద్యార్థులు, పిమ్మట స్థానికపోలీసుదళము సక్రమముగ రాయల్ సాల్యూటుచేసిరి

తరువాత స్థానికశివాలయమునకేగి హిందువులు పూజాభజనలు మహమ్మదీయులు నమాజుచేసి ప్రభువుగారియొక్కయు వారిసంతతియొక్కయు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధికై ప్రార్థనలు జరిపిరి

పగలుపండ్రెండుగంటలకు సుమారు ౩౦౦ బీదలకు అన్నదానము చేసిరి మరియుబీదలకు అనాథలకు వస్త్రదానములుచేయబడెను

సాయంత్రి ౬గంటలనుండి స్థానికాలభవనము పైనను,దేవాలయముపైనను గ్రామమంతట ను అమితాలంకారమును ప్రకటించునట్లు దీపములువెలిగింపబడెను

జటప్రోలు

[విలేఖరి]

శ్రీశ్రీ ఘనత కెక్కిన మన నిజాం ప్రభువర్యుల రజతోత్సవము నేడు ప్రారంభమైనది ప్రారంభదివసమున జటప్రోలుసంస్థానాధిపతులగు శ్రీమహారాణీగారు సంస్థానోద్యోగబృందముతోడను, పరివారముతోడను ఉదయమున మైదానమున సమావేశమై శ్రీనిజాంప్రభువర్యుల ఘనతనుగూర్చి ముచ్చటించుచు లోకమునకుశ్రీశ్రీనిజాంప్రభువర్యులొనగూర్చు పరోపకారకార్యములను నుగ్గడించుచు శ్రీనిజాంప్రభువుగారికి ఏకగ్రీవముగ కృతజ్ఞతను వెల్లడించిరి తిరిగి సాయంకాలమునందు మైదానపువేడుకలు,బాలురఆటలు గుఱ్ఱపుపందెములు మొదలగు వినోదములెన్నిరోజుజరుపబడినవి శ్రీమహారాణీగారు తదనంతరము ఎంగరుబీదసాదలు చుట్టుప్రక్కలపల్లెలనుండి యీవేడుకలను చూచుటకు వచ్చిరో అందరకును అన్నదానముచేసిరి.పిల్లలకు మిఠాయికూడపంచిపెట్టబడెను రజతోత్సవము మహావైభవముతో జరుపబడినది భగవానుడు శ్రీశ్రీనిజాంప్రభువర్యులకు సంపూర్ణాయురారోగ్యములనిచ్చుగాక యనుమంగళప్రార్థనలతో వేడుకలుముగింపబడినవి

సికింద్రాబాదు

[విలేఖరి]

సికింద్రాబాదు ౧౩-౨-౩౭

సికింద్రాబాద్ రైల్వేస్టేషనకు సమీపములోనున్న గణపతి ఆలయములో తే ౧౩-౨-౩౭ దీని హెచ్-యి-హెచ్- ది నైజాము వారి సిల్వర్ జూబిలీమహోత్సవసందర్భమున వారి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధినికోరుచు గణపతిసహస్రనామపూజయు బ్రాహ్మణభోజనమును జరిపింపబడెను-

సికింద్రాబాదు రైల్వే ఆడిట్ ఆఫీసు సమీపమునందున్న శ్రీ పాండురంగాలయములో నీ ౧౩-౨-౩౭ తేది హెచ్-యి-హెచ్- ది నైజాముగారి ఆయురారోగ్య ఐశ్వర్యములను, గోరుచు సిల్వర్ జూబిలీమహోత్సవసందర్భమున శ్రీపాండురంగ భజనమండలిచే రాత్రి ౯ గంటలు మొదలు ౨ గంటలవరకు అఖండముగా భజనజరుపబడెను- సోదరసోదరీమణులు దయచేసి విని యానందించిరి-

[విలేఖరి]

సికింద్రాబాదు ౧౫-౨-౩౭

నేటిసాయంకాలము [౧౩-౨-౩౭] స్థానిక సమాజపు సభ్యులును మరికొందరభిమానులును ఆర్యసమాజమందిరమున సభగూడి మహాఘనతవహించిన శ్రీ నిజాంప్రభువర్యులకు ఆయురారోగ్యములను ప్రసాదింపవలెనని సర్వేశ్వరుని తమ మనఃపూర్వకముగా ధ్యానించిరి- సంగీత, భజన, హవనములతో కార్యక్రమమారంభమయ్యెను- సమాజోపదేశకులగు శ్రీయుత అడిపూడి సోమనాథరావుగారు దయామయుడగు మహరాజా ప్రజలకొనర్చినయుపకారములను గురించి గంభీరముగా జెప్పిరి-

కేశవరాధూ కన్యాగురుకుల విద్యార్థినియగు శ్రీమతి సుశీలాదేవికన్యగారు శ్రీనిజాముగారి ౨౫ సంవత్సరముల ఆదర్శప్రాయంగు పరిపాలనమునుగురించి హిందీభాషలో నుపన్యసించి తుదకు రాజక్షేమముకొరకై భగవంతునకు ప్రార్థనొసగెను. అనంతరము శ్రీయుత ఆర్. కె- మొదల్యార్ గారు ప్రజాభ్యుదయమునకై రాజాగారొనర్చిన గొప్పకార్యములను ప్రశంసించినట్లు చెప్పిరి- శ్రీనిజాంగారి రాష్ట్రమునందు ప్రజలందరు సంతుష్టిచే మెలగుచున్నారనియు, భవిష్యత్తులో శ్రీవారిస్వర్ణోత్సవము, హీరోత్సవము అత్యానందముతో జరుపబడి ఇంకయు రానున్న హక్కు జరుగవలెనని ప్రార్థించుచు అధ్యక్షోపన్యాసము ముగింపబడినది- పిదప హారతి శాంతిపాఠముతో సభ సమాప్తమైనది-

హుజూరునగరం

(స్వకీయ విలేఖరి)

హుజూరునగరం ౧౨-౨-౩౭

శ్రీ నిజాంప్రభువర్యుని రజతోత్సవసందర్భమున గ్రామమంతయు సాంగ్యముగ మొదలు విచిత్రవర్ణముల పతాకములు కట్టబడినవి- జూబిలీ మైదానము, పోలీసు స్టేషను గ్రౌండు, మున్నగునవి పలువిధంబుల పుష్పతోరణములతో యుండెను-

ఉదయము దేవాలయములందున్నూ, మసీదులందును శ్రీ . వారి ఆయురారోగ్యములకై మంత్రపుష్పము- ప్రార్థన జరుపబడెను- దేవాలయములందు చిత్రాన్నములు వినియోగింపబడెను-

౧౦ గం॥ లకు పోలీసు మైదానమందు మేళతాళములతో శ్రీవారి తాజ్ ముద్రగల పచ్చపట్టు విజయధ్వజము [జెండా] నుస్థాపించి పోలీసువారిచే ప్రసిద్ధమగు రాయల్ స్లూట్ జరుపబడెను-

గ్రామప్రముఖులు, న్యాయవాదులు సాహుకార్లు, అనర్గమునిండ వివిధాలంకారశోభితులై తమతమ ఆసనములందు ఆసీనులైయుండగా— ఛాయాపటములు తీయబడెను-

మధ్యాహ్నము మౌల్వీమీర్ గులాం ముస్తఫాసాహెబ్ తహశ్శీలుదారుగారి యాధిపత్యమున సభ విజయప్రదముగా కొనసాగింపబడెను- ప్రథమమున శ్రీ రామచంద్రారెడ్డి న్యాయవాదులుగారును, జోయినేపల్లి వెంకటరామరావు హైకోర్టు వకీలుగారును, ఉర్దు, తెనుగునందు శ్రీవారి ప్రజానురంజకత్వ పరిపాలనావిధానమును పండిత పామరరంజకమగునట్లు ఒకరొకరిగా నుపన్యసించిరి-

అనంతరము శ్రీమాన్ కె- యన్- ఆచార్య (నల్లగొండజిల్లా ఆంధ్రప్రచారక్) గారు శ్రీవారి గుణసంకీర్తనము భగవంతునికి పోల్చిచూపి సభికులందరిని ఆనందాబ్ధిని ఓలలాడించిరి- సభావరణమంతయు కరతాళధ్వనులచే మిన్నుముట్టెను- గ్రామమంతయు శ్రీనిజాముగారు స్వయముగా ఇచ్చటికి విచ్చేసినట్లు అత్యుత్సాహజనకమై యలరారుచున్నది-

మంథెన

[విలేఖరి]

మంథెన ౧౬-౨-౩౭ —

౧౨ ఫర్వరి ౧౯౩౭ సూర్యోదయము వరకే గ్రామమంతయు నొకనూతనోత్సాహముతో కళకళలాడుచుండెను ఎక్కడ జూచినను రాజభక్తిసూచకములగు సంభాషణములే ఎటుచూచినను రాజాగారి గుణగణవర్ణనములే వినబడుచుండెను అంతకుముందుదినమే గ్రామములందరు రజతోత్సవపు ఊరేగింపులో పాల్గొనవలెనని చాటింపబడియుండెను- కావున తాలూకాలోని వివిధగ్రామములనుండి జనులీయుత్సవములో పాల్గొనుటకు జనుదెంచుచుండిరి-

తొమ్మిదిగంటలకు ఊరేగింపు బయలుదేరి శ్రీ తహసీలు కచ్చేరివరకు చేరెను- ప్రభుత్వోద్యోగులును, ఇతరులును వేలకొలది ఇందుపాల్గొనిరి- తహసీలుకచ్చేరిలో మా ప్రభుత్వపతాక మెగురవేయబడెను- జెండావందనము జరిగిన మీదట శ్రీప్రభువుగారి ఆయురారోగ్యములకై ప్రార్థనలుజరుపబడినవి- దేవాలయములందును మసీదులందును అలంకారములు, దీపోత్సవములు, ప్రార్థనలు జరుపబడినవి-

౧౩ ఫర్వరి ఆదివారమునాడు ఉదయమున విద్యార్థులకును, విద్యార్థినులకును వారివారి పాఠశాలలలో మధురపదార్థములు పంచిపెట్టబడెను

పాఠశాలావిద్యార్థులచే సాముదాయికముగ ప్రార్థనలు సలుపబడెను- బాలురచే ఉర్దూ తెనుగుభాషలలో వ్యాసములు జరుపబడెను-

మూడవనాడు [౧౪-౨-౩౭] ఉదయము వందలకొలది బీదవారికి ధాన్యము పంచబడినది బీదలు కనబరచిన యుత్సాహమును, వారొసగిన దీవనలును వర్ణనాతీతములు- దూరదూరగ్రామములనుండి ధాన్యమును తీసికొనుటకు చాలమంది వచ్చిరి- నాలుగవదినము [౧౫-౨-౩౭] నాడు ప్రాతఃకాలమున బీదలకు గుడ్డలు దానము చేయబడెను-

ఖురానులోని కొన్ని ఆయతులు చదువబడిన తర్వాత తహసీల్దారుగారు "రజతోత్సవసందర్భమున శ్రీప్రభువుగారిచే యొసగబడిన ఫర్మానాను ప్రజలకుచదివి వినిపించిరి. అఫ్జల్ ఖాన వేంకటరాజన్న అవధానిగారు తెనుగులోనికనువదించిరి ఫర్మానావినిపింపబడినప్పుడు సభ అంతయు గౌరవార్థము లేచినిలుచుండిరి

అటుతర్వాత ఈనాటిసమావేశమునకు శ్రీయుత లియాకత్ అలీఖాన్ బి ఎ, (ఆనర్సు) ఎల్ ఎల్-బి-, (ఆనర్సు) బ్యారిస్టరు-ఎట్-లా (కింగ్సు కాలేజి లండన్) మున్సిఫ్ గారు అధ్యక్షత వహించుటకు తహసీల్దారుగారిచే గోరబడిరి- అధ్యక్షుడు పీఠమలంకరించినంత పుష్పాలంకృతులు జేయబడిరి-

పిమ్మట శ్రీనారాయణదర్శిగారు రజతోత్సవసందర్భమున ప్రభువుగారి నభినందించుచు జరుపువారియెడగల యుపన్యాసశ్రేష్ఠులు ఈ సందర్భమునందలి వారిసంతోషమును దెలుపు తీర్మానము ప్రవేశపెట్టిరి- శ్రీయుత గోను భాస్కరోపాధ్యాయ తీర్మానమును బలపరచుచు ప్రభువుగారి గుణగణములను, వారి పరిపాలనాకాలములోని సంస్కరణములను, ప్రజోపయోగకరములగు వివిధకార్యములను గురించి యొక వ్యాసమును జదివిరి అటుతర్వాత శ్రీయుతులు మహావాది సీతారామరావువకీలు, కిషన్ రావు, మొహబూబ్ ఖాన్, ఖాజీగద్దీగారలు తమచేరచింపబడిన వ్యాసములను జదివిరి-

కడపటశ్రీయుత మహమ్మదు ఇబ్రాహీం బి-ఏ-బి-ఎల్ తహసీల్దారుగారు తమ మహోపన్యాసముతో శ్రీప్రభువుగారి పాలనమందలి విశేషములను, ఇతరులగు నుపన్యాసకులచే విడువబడిన యంశములను ముఖ్యముగా న్యాయసాయక సౌకర్యములను గురించియు, ప్రభువుగారి యౌదార్యమును, ఆదర్శప్రాయమగు జీవితమును గుఱించి సోదాహరణముగ నుపన్యసించి ప్రజలయందు రాజభక్తితరంగములను లేపిరి- శ్రీప్రభువుగారికిని, రాణిగారికిని, రాజకుమారులకును, రాజకుమార్తెలకును ఆయురారోగ్యైశ్వర్యములనొసగుటకు భగవంతుని ప్రార్థించుచు ముగించిరి-

శ్రీలోకేగారిరామన్న మత్తెదారుగారును, సూర్యారెడ్డివకీలుగారును తమతమ గ్రామములలో "ముసాఫిర్ ఖానాలు" కట్టించి రజతోత్సవస్మారకములను నిల్పుటకు ప్రత్యేకకృతజ్ఞతలకు బాత్రులైరి-

ఈనాల్గుదినములును గ్రామములోని ప్రభుత్వభవనములపైనను, ఇతరభవనములపైనను, దేవాలయములు మసీదులు వీధులందును దీపములు వెలిగింపబడినవి- ఈగ్రామమున నిమధ్య రజతోత్సవముతో సమానమగు ఉత్సవమేదియు జరుగలేదని యనుకొనుచున్నారు-

ఇన్నిదినములును రజతోత్సవముకొఱకు ప్రత్యేకశ్రద్ధవహించి జాతిమత వివక్షతలేకుండ అందరిని తమ సౌశీల్య సౌహార్దయములతో తమసహాయమునకొసగునట్లొనర్చిన శ్రీమహమ్మదు ఇబ్రాహీం బి-ఏ-బి-ఎల్ తహసీల్దారుగారెంతయు ప్రశంసనీయులు-

భువనగిరి

(విలేఖరి)

భువనగిరి ౧౩-౨-౩౭

నేడు సాయంత్రం ఉదయము మహమ్మదీయు లందరు మసీదులోనికి, హిందువులు దేవాలయములోనికి వెళ్లి ప్రభువుగారికి ఆయురారోగ్యైశ్వర్యముల ప్రసాదించునట్లు దైవమును ప్రార్థించిరి. పేటయందు పచ్చలకట్ట సోమేశ్వరాలయమున బాజాలు మ్రోగుచుండి సమావేశమైరి. శ్రీయుత ... రాజారావుగారు వైజాంధ్ర ... వెంకటరావు పంతులుగారు ... ప్రభువుల చరిత్రను గూర్చి ఉపన్యాసము లిచ్చిరి. విజయాభ్యాగములతో సభ ముగిసెను.

బీదరు

[స్వకీయ విలేఖరి]

బీదరు ౧౩-౨-౩౭

నేటియుదయము పోలీసుగ్రౌండునందు వలయాకారముగ వివిధవర్ణ పతాకములచేత అలంకరించి చక్కని శిబిరమును నిర్మించిరి. ఆంగ్లేయాశ్వరములచే సుస్వాగతము అర్పింపబడెను. ముఖ్యవీధులలో పతాకములు కట్టబడెను. ఉదయము ... గంటలకు సభకు దయచేయించిన ప్రజలును, అధికారులును, ... విచ్చేసిరి. ... ప్రదర్శనము ... మునుగు ... విద్యార్థుల ... సవారీలును బ్యాండువాయిద్యము ... ప్రభువుపై చక్కని గీతము పాడుచు వెడలిరి. గౌరవార్థము తుపాకులు కాల్చబడెను.

సంగారెడ్డి (రంగాపురము)

(విలేఖరి)

రంగాపురము ౧౨-౨-౩౭

రంగాపురము జడచర్ల రైల్వే స్టేషనుకు [౪] మైళ్లదూరమున నున్నది. ఇచ్చటికి ... సర్కారు ... గల ... రంగాపురము ... ప్రసిద్ధము. ఈ సంవత్సరము గతసంవత్సరములందు వలెనే ... స్వామిగారి యుత్సవము జరుపనది. ఇప్పటికే ... మహబూబునగరు జిల్లా వారి ... మరియు సన్నని ఉన్ని దారములతో నేయబడు ... మరియు ఈ జిల్లాలో ... ఈ జిల్లా ... రంగారెడ్డి యుత్సవము ...

ఉచితముగా విద్యుచ్ఛక్తి సప్లై

(విలేఖరి) గుల్బర్గా ౧౩-౨-౩౭

రజతోత్సవము

నగరమునందు వివిధవర్ణ పతాకములచే అలంకరింపబడెను. ... రజతోత్సవప్రయత్నములు జరుగుచున్నవి.

మంటపప్రారంభ నిర్మాణము

... అని ... మంటప నిర్మాణము ... తెలియుచున్నది.

విద్యుద్దీపములు

రాజపోటల ... విద్యుద్దీపముల ... విద్యుచ్ఛక్తి ఉచితముగా నిచ్చుచున్నారు.

జేబుదొంగలు

[విలేఖరి]

బీదర్ ౧౩-౨-౩౭

౧౨-౨-౩౭వ తేదీ మంగళవారం రోజున గంభీరరావుపేటనుంచి ఐదుగురు వైశ్యులు ... ప్రభువుగారి రజతోత్సవము దర్శించుటకై వచ్చియుండిరి. శ్రీమద్రాబాదు జేమ్స్ గోష్ఠములు సాయంత్రము ... నిలచియుండిరట. అప్పుడు ఒకయువకుడు ఆ వైశ్యుని జేబులో చేయి వేసెనట. అంతలో యువకుని చేయి పట్టుకొనిరట. అతడు రూపాయలు క్రింద పారవేసెనట. వైశ్యుని జేబులో రూ ... ఉండెనట. ... దొరికెనట. ... సరిగా తెలియుచున్నది.

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో — చందానంబరు తమకు పంపుపత్రికపైన వుండును

అమ్మకము

వరంగల్లుజిల్లా హన్మకొండలోవున్న కీ॥ శే॥ మౌల్వీ నరుల్ ముజఫర్ ఖాన్ [జిల్లా పోలీసు మొహతెమీం] గారివి పెద్ద మసీదువద్ద సూబేదారు మహల్లాలో రెండు (సఫాయి)ఇండ్లును, ఇదేమహల్లాలో చిన్నమసీదు వద్ది ౧౬ఇండ్లు, ౮ మడిగెలును, ౧౩౪౬ ఫసలి ఫస్లీ ౨౫ వతేదీ[౧౯౩౭౯సిభ్రు. ఏజా ౧౭ వ తేదీ,౧౯౩౭ ఈసవిమార్చి ౯ వతేదీ] మంగళవారము [ఉదయము ౧౦ గంటలకు రెండుఇండ్లును, పగలు ౩ గంటలకు ౧౬ఇండ్లు, ౮ మడిగెలును ఆదే స్థలమందు) సేబారా హర్రాజు చేయబడును ఈఇండ్లు రాచబాటయందు, సర్కారు కచేరీలకు సమీపమందుండుటచే కొనువారికి చాలా లాభముగా నుండును. మరల ఇట్టి ఆస్తి లభించుట దుర్లభము ఇతర వివరములు వేరుగా ప్రకటించబడినవి

తూర్పు	పడమర
సూబేదారిమహల్లా, పెద్దమసీదురోడ్డు	పడవాభూమి
ఉత్తరం	దక్షిణం
సందు	సూబేదారికి వెళ్ళు పెద్దరోడ్డు

ఇట్లు
మహమ్మదుఖులజ్ బేగు బ్యారిష్టరు ఆట-లా మరియు మీర్ మహాజరలీ హైకోర్టు వకీల్. కమీషనరాన్ మొకద్దమ కరా అదాలతు దారు ల్ఖజా బల్దా సర్కారు ఆలి.

రజతోత్సవ కార్యక్రమము

౧౭వ ఫర్వర్దీ—

ఈరోజు పురోద్యానవనములో విందేర్పడియుండుటచే సాయంత్రం గం ౮-౩౦ లకు శ్రీశ్రీ ప్రభువుగారు రాజకుమారులతో పురోద్యానవనమునకు వేంచేసిరి సుమారు ౩ వేలమంది అతిథులతో విందుగుడిచిరి ఇందు మంత్రులును, నిజాంరాష్ట్రేతర, నిజాంరాష్ట్ర అతిథులును రాకుమారులును, స్థానికపత్రికా సంపాదకులును పాల్గొనియుండిరి. మంత్రివర్గము, రాకుమారులు, రెసిడెంటు హార్డ్గు,షాహ్జాదా నవాబు ఒసాలతుజాబహద్దురుగార్లు ఒకకుటీరమందును, తదితరులొకకుటీరమందున విందుకుడిచిరి

౧౮ వ ఫర్వర్దీ

ఈరోజుఉదయము గం ౧౧-౩౦ గంటకు నిజాంప్రభువుగారు మక్కామసీదునకు వెళ్ళిప్రార్థన గావించిరి రాకుమారులును, ఈప్రార్థనలో ప్రధానామాత్యుల విర్మాణశాఖమంత్రి తప్ప తదితరమంత్రివర్గము ను ప్రభువుగారి సోదరుడును మతసంస్థల ఉన్నతులు పాల్గొనిరి మతశాఖపక్షమున తగుఏర్పాట్లు చేయబడుచుండెను ప్రార్థనానంతరము కొన్ని మతసంబంధమైన ఉపన్యాసములతర్వాత చర్మసులముల (గోరీల)ను పూలమాలాలంకృతులు గావించిరి ఆపైన సుమారు ౧-౧౦గంటలకు ప్రభువుగారు గృహోన్ముఖులైరి

ఈరోజు, రాష్ట్రేతరులగు అతిథులు గోలకొండ ఉస్మాన్ సాగరు,హిమాయతుసాగరు, మక్కామసీదు,ఆజాసమా మొదలగు ప్రసిద్ధ చారిత్రక స్థలములవీక్షించిరి

౧౯ వ ఫర్వర్దీ

ఈరోజు సికింద్రాబాదు పౌరులపక్షమున విందేర్పాటైయుండినందున శ్రీశ్రీప్రభువుగారు సాయంత్రం గం ౫-౪౫ లకు సికింద్రాబాదు పురోద్యానవనమునకు విజయము చేసిరి వీరిని,రజతోత్సవకార్యనిర్వాహక వర్గముతోపాటు ఖాన్‌బహద్దరు అల్లాఉద్దీన్ ఆహ్వానించిరి ప్రభువరేణ్యుడు సింహాసన మలంకరించినతర్వాత ఖాన్‌బహద్దరు అబ్దుల్ రహిమాన్ వారు అభివందనపత్రము సమర్పించిరి ప్రభువుగారు ప్రత్యుత్తరమిచ్చుచు, "హైదరాబాదుల పౌరులవలెనే మీరుకూడానన్ను సన్మానించినందుకు నేను చాలాసంతోషించుచున్నాను ప్రజలు, పురుషులందరును ఉన్నతవిద్యనభ్యసించి ఉన్నతదశనొంద కృషి చేయుచుండవలెను మీయభివందనపత్రములో వివరించినవిషయములు నా సంతోషమునకు కారణములు. నేను మీకందరకును కృతజ్ఞత తెల్పుచున్నాను" అని ప్రత్యుత్తరమొసగిరి

తర్వాత, ఖాన్‌బహద్దరు అల్లాఉద్దీన్ "మరీ గావుకోరు"పక్షమున అందమైననొక ధరణి ౫ వేల రూపాయీలు కర్చుపెట్టగలదిసమర్పించిరి ఆటుపిమ్మట, అనాటుల్ రెసిడెంటు సర్ డి జి హెకన్జి "సికింద్రాబాదు పక్షమున మా ఘన ప్రభువుగారిని పూలమాలాలంకృతులుగావించుటకు మిక్కిలిఆనందించుచున్నా" నని పూలమాలతో అలంకరించిరి.

పిదపవిందుకుడిచిరి ఆందు మంత్రివర్గము,రాకుమారులు రాజసోదరుడు గౌరవప్రముఖులు సకింద్రాబాదు ఆంగ్లేయ సైనికోద్యోగులు పాల్గొనిరి

శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషానిలయ

అభినందన సభ

మహాఘనతవహించిన శ్రీనిజాంప్రభువువారి రజతోత్సవసందర్భమున నిలయపు భవనములో ౨౪-౨-౩౭ తేదీ బుధవారంసాయంకాలము ౬ గంటలకు అభినందనసభ జరుపబడును

సోదరీ,సోదరులు సకాలమునకు దయచెయ ప్రార్థితులు.

౨౧-౨-౩౭ సుల్తానుబజారు } ఇట్లు ఖండవల్లి లక్ష్మీరంజనం గౌ॥ కార్యదర్శి

పరివర్తనము

నల్లగొండ ఆర్యసమాజము మంత్రిగారు, ఆర్యవర్తమతోపదేశకులగు శ్రీమాన్ పండితనరేంద్రజీగారి కార్యదీక్ష చేర౦౦౦మంది ఇస్లాముమతములో ఇటీవలనే పరివర్తనముకాబడిన అస్పృశ్యులనుతిరిగి హిందూమతములోకి చేర్చినటుల తెల్పుచున్నారు

సెలవుదినము రద్దుచేయబడుట

శ్రీశ్రీ నిజాంప్రభువుగారి కుమారుడగుకీ॥శే॥ సాహెబ్జాదా నవాబు జవ్వాదుజాహ్‌గారి స్మారకచిహ్నముగ ప్రతిసంవత్సరము ౨౪ జమాదిల్సాని ( )రోజు నిజాంరాష్ట్రమందన్ని కార్యాలయములకు సెలవు ఇవ్వవలసినదిగా ఆజ్ఞాపింపబడెను కాని, కీ॥శే॥లవారి శాశ్వత స్మారకచిహ్నముగా శిశువైద్యశాల నిర్మించుటకు ఆజ్ఞాపించబడి యుండుటచే, సెలవు దినమురద్దుచేయబడినది

రజతోత్సవ పాఠశాల

హైదరాబాదు ఫర్వర్దీ —

రజతోత్సవ కార్యనిర్వాహక సహాయ కార్యదర్శిగారికి నాజి పయ్యదలీఖాన్ జాగీర్దారు గారిట్లు తెల్పిరి —

"రజతోత్సవ చందాధనములో కొంతసొమ్మువార్షికముగా ౧౨౦౦౦లవరకు చేయబడినవి జాగీరు రైతులబాలుర విద్యాభ్యాసమునకై నొకపాఠశాలనిర్మించుచున్నాను ఈగృహనిర్మాణమునకగుద్రవ్యము నేనేభరించుకొందును మరియు పాఠశాలపేరు "రజతోత్సవపాఠశాల" అని పెట్టబడుచున్నది ఈపాఠశాలలో ఒకభాగములో రేడియో స్థాపించబడును

పురోద్యానవనములో నూతన ప్రదర్శనశాల

నిర్మాణ శాఖవారిచే సిద్ధపరచబడిన ౨౫ సంవత్సరములనిర్మాణములు తెల్పుపట్టము నుమరియురజతోత్సవసందర్భములో వివిధసంస్థలనుండి ప్రభువుగారికర్పింపబడిన ధరణిలు మొదలగు ప్రభువుగారికిఅర్పించిన వస్తువులను ప్రదర్శనరూపకముగా నుంచబడుటకు నొక సామాన్య మేఘనను ఆద్యపుకప్పుతో ముఖ్యమైనస్థలమందు నిర్మించగలందుకు ఆజ్ఞప్రసాదించబడినది— ఈభవనశంఖుస్థాపనము ఈ[జేజా]నెలలో కోంచెం చేయబడును రాబోవు రజబునెలలో ప్రభువుగారు ఈభవనప్రారంభోత్సవము జరుపుదురు-ఆనాడే ప్రత్యేకసమావేశము సంబంధ ఉత్సవములను, బోధకా సమావేశమునను జరిపేదరు

సవరణ

గోలకొండ పత్రిక ౭౮ సంచిక (పుష్య॥ ౧౨ లు) లోని ౩ పుటలో పారిజాతవిద్యార్థి వసతిగృహమునకు సంబంధించిన విరాళములలో శ్రీయుత వెంకటరామారెడ్డిగారు రు ౧౫౦ లు యిచ్చియున్నారు. అచ్చుపొరపాటువలన ౧౫ రు. లు అని పడినది వారు యిచ్చినది ౧౫౦ రు. లు అని గ్రహించవలెను.

గో. ప. సం.

గోలకొండపత్రిక

ధాత నామ సం॥ మాఘ బ॥ ౧౨

సోమవారము

ప్రభువుగారి సూచనలు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు, తమ రజతోత్సవ సందర్భమున తమకు వివిధ ప్రజాసంఘములచే సమర్పించబడిన వినతిపత్రములకు ప్రత్యుత్తరముల నొసంగునపుడు ఆయా సంఘములు తమయెడ వెల్లడించిన భక్తివిశ్వాసములకై తమ సంతోషమును తెలుపుచుండుటకు వారలకు కొన్ని సూచనలను కూడచేసినారు. ఆసూచనలు ఎవరెవరికి చేయబడినవో వారలచే తప్పక అనతికాలమున ఆచరణలో పెట్టబడునని నమ్ముచున్నాము.

అందు మొదటిది రజతోత్సవప్రారంభదినమున జూబిలీహాలులో ప్రజలపక్షమున మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహాదర్ గారిచే సమర్పించబడిన వినతిపత్రమునకొసంగబడిన ప్రత్యుత్తరము. ఆప్రత్యుత్తరములో మ. ఘ. వ. ప్రభువుగారు "ప్రారంభవిద్య అంతటను వ్యాపింపవలయుననియు, ఇప్పటికంటె ఎక్కువప్రాథమిక పాఠశాలలుండవలెననియు, వాటికన్నిటికిని తగిన భవనములుండవలెననియు, లోకల్ ఫండు కమిటీలద్వారా ప్రాథమికవిద్య విషయమున శ్రద్ధవహించి దానిఅభివృద్ధికై పాటుపడుటకు అవకాశము లొసంగబడవలెననియు నా ప్రత్యేకమైన కోరిక" అనిచెప్పినారు. బహుశా ఈకోరికననుసరించి సాగిన నిర్బంధోచిత ప్రాథమిక విద్యా శాసనము త్వరలో చేయబడునని ఆశించెదము. ఉన్నతవిద్యాపీఠమును గూర్చి "కాని నేను ఈ సంస్థ స్వతంత్రాభివృద్ధిని తన ప్రధాన లక్ష్యముగను ప్రఖ్యాతికారణముగను గ్రహించవలెనని కోరుచున్నాను" అనిరి ప్రభువుగారు.

"పూర్వపుఖండ దేశములలో వలె... వైద్యము వృద్ధిగావలెననియు, ... శాఖ స్థాపించబడవలెననియు, మరియు, పరోక్షముగకూడ వృద్ధిజెందవలెననియు ఆశించి, వైద్యశాఖవారింతవరకు చేసినపనిని మెచ్చుకొని, "ఊపిరితిత్తుల రోగములకొక ఆసుపత్రియు, పిచ్చివారికొక ఆసుపత్రియు, నవీన పద్ధతుల ప్రకారము స్థాపించబడవలెను" ... ప్రాచ్యవైద్యవిధానములు ప్రజలకు చాలయిష్టమైనవని గ్రహించి, ... వైద్యశాఖ అవిధానములయొక్క అభివృద్ధికి ... చేయుటకు కోరుటలించిరి.

ప్రత్యేకముగా పారిశ్రామిక శాఖ ప్రభువారివ్యక్తీకరించిన సలహా గమనింపదగినది. రాష్ట్రములో పరిశ్రమలు చాలినన్ని లేనందున కాలము పారిశ్రామిక ... చేర్చుటకై ఎన్నిఏర్పాట్లుగావించినను వ్యర్థమేనని మరెవరును గ్రహించని ప్రభువుగారు గ్రహించి, "ఈ శాఖ (పారిశ్రామికశాఖ) స్థానికపరిశ్రమలఅభివృద్ధియెడ ఎక్కువశ్రద్ధవహించి ఈరాష్ట్రములో సాధ్యమైనన్ని ఎక్కువపరిశ్రమలనుస్థాపించవలెనని నాయభిలాష. విద్యావిధానసంస్కరణ ప్రణాళికప్రకారము నేర్పబడబోవు సాంకేతిక విద్యయొక్క సాఫల్యము రాష్ట్రములోవివిధపరిశ్రమలను స్థాపించిఅభివృద్ధిచెందించుటపైననే ఆధారపడియుండును" అని నుడివిరి. మెకంజీప్రణాళికపై ప్రజలఅభిప్రాయములను గైకొనుసందర్భమున పారిశ్రామిక విద్యకు సంబంధించిన సంస్కరణవిషయమున మేమిదే యభిప్రాయ మిచ్చియుంటిమి.

తుదకు మంత్రివర్గమునకిచ్చిన ఈఉపదేశము అన్నిటికంటె ముఖ్యము.

"మంత్రివర్గమువారు గ్రామోద్ధరణ విషయమునను, గ్రామప్రజలకష్టముల నివారణవిషయమునను చేయవలసిన ప్రయత్నములలో దేనినికానిచేయక వదలకుందురుగాకయని ఆశించుచున్నాను. ఇప్పటికి కొంత అభివృద్ధిసాధించబడినది నిజమే. కాని ఇంకను ఎంతో అభివృద్ధి జరుగవలసియున్నది." ముందుకుకూడ ఈ అభిప్రాయము ప్రభుత్వవిధానమందు ముఖ్యలక్షణమైయుండునని నమ్మవచ్చును.

తర్వాత నగరాభివృద్ధి సంఘపక్షమున ... నవాబ్ మొయిన్‌జంగ్ బహాదర్ గారిచే యొసగబడిన వినతిపత్రమునకు ప్రత్యుత్తరమును ప్రభువుగారిట్లనుగ్రహించెను "నగరాభివృద్ధిసంఘము తనకాలమును, ధనమును ఉత్తఆడంబరములకంటె ఇరుకుసందులను శుభ్రపరచుటకును, దరిద్రులకంపకట్టించుటకును ఎక్కువగ వినియోగించవలెను" ఇదియే ప్రతి నాగరక రాష్ట్రమందును నగరాభివృద్ధి శాఖల ప్రధానలక్ష్యమైయున్నది.

ఇక పదవాలకసభ్యులు, జాగీర్దారులు, వకీళ్ళు మున్నగువారలు వేరువేరుగా ప్రభువులకు సమర్పించిన వినతిపత్రముల కన్నిటికిని కలిసియిచ్చిన ప్రత్యుత్తరములో కొన్నిభాగములు గమనించదగినవిగలవు. జాగీరుదారులనుగూర్చి జాగీరులునుంచవలెనని ... ఉడనిలిచియుండవలెననియే తమయభిమతమని చెప్పుచు ప్రభువుగారిటనిరి. "కాని ఇదికొంతవరకు జాగీర్దారులపైననే ఆధారపడియున్నది .. ముఖ్యముగా జాగీర్దారులు తన జాగీరు నివాసుల క్షేమమునకై పాటుబడుచో, ఉతరగతివారు (జాగీర్దారులు) ఈరాష్ట్రమునకు బలముగానుండగలరని నాకు అన్నివిధముల నమ్మకముగలదు." ఈవచనములో ఎంతోగంభీరమైనసత్యముఇమిడియున్నది నిమ్నజాతులనుగూర్చి చెప్పుచు వారిట్లనిరి "వారలు విద్యాహీనులగుటచే, ముఖ్యముగా నారాజ్యమందు వారిసంఖ్య హెచ్చుగానుండుటచే వారల విషయమై ప్రభుత్వమువారు ఎక్కువ శ్రద్ధవహించదగియున్నది .. నాప్రభుత్వము వారలవిద్యాభివృద్ధినిగూర్చియు, సామాన్యాభివృద్ధినిగూర్చియు ప్రత్యేకశ్రద్ధ వహింతురని ఆశించుచున్నాను." ఇదియు కార్యరూపమున నెక్కువగ ప్రతిఫలించునని నమ్ముచున్నాము.

ఇవి ప్రభువుగారు తమరజతోత్సవ సందర్భమున నొసగిన వరములనిభావించుచున్నాము. ప్రభుత్వమువారును, ప్రభుత్వాధికారులును అట్లే గ్రహించి వీటికి కార్యరూపమొసగెదరని నమ్ముచున్నాము. ఇట్టివరములనుకార్యరూపమున ననుభవించునప్పుడు ప్రజలకీరజతోత్సవము ఆనందకరముగ స్మరణకువచ్చుచుండగలదు.

నిజాంరాష్ట్రములోని న్యాయపరిపాలన

వ్యాసకర్త—

నవాబ్ సర్ అమీన్‌జంగుబహద్దురుగారు

కె. సి. ఐ. ఇ., సియస్ ఐ., యఫ్. యఫ్., ఎ. యస్. యం. ఎ., పిహెచ్. డి.,

మ. ఘ. వ. హైదరాబాదు, రాయల నిజాంగారి పరిపాలనాకాలములో ప్రవేశపెట్టబడిన అనేకములైన ఉపయుక్తసంస్కారములలో పదునెనిమిదవ ... యేట ఉన్నత న్యాయస్థానపునర్నిర్మాణము, న్యాయస్థానములకొసగిన స్వాతంత్ర్యము, ఆధిక్యముయుక్తమగునట్లు న్యాయపద్ధతి, న్యాయ అధికారములందు న్యాయవిచారణ సంబంధమైన శాఖ (Judicial) కార్యనిర్వహణ సంబంధమైనశాఖ (Executive) నుండి సంపూర్ణముగ వేరుచేయుట — వీటికంటె ఎక్కువ ప్రజాక్షేమకరములును విశాలఫలితములునగు సంస్కరణములు చాల తక్కువ.

మొదటి సర్ సాలార్ జంగుగారిచే ఉన్నత న్యాయస్థానము యొక్క వ్యవస్థ అధికారములను నిర్ణయించుటకై చేయబడిన ప్రాతి "ఖానూన్ దుల్ ఉమలు"నురద్దుచేసి దానిస్థానమున హైదరాబాదు దుశాసనసభచే చేయబడినశాసనమొకటి దానిని అమలుపరచిరి. మ. ఘ. వ. ప్రభువుగారు అనుగ్రహముతో ఉన్నత న్యాయస్థానము యొక్క నూతనదివ్యభవనమునకు ప్రారంభోత్సవము జరుపునప్పుడు వారొకపర్యాయమునను గ్రహించి ప్రధాన న్యాయమూర్తులకనుతక్కిన న్యాయమూర్తులకు మతమువిధులమునెట్టిభయము గాని మొగమాటముగాని లేకుండ వెరవేర్చవలసినదని ఆజ్ఞనొసగిరి. ఆ న్యాయమూర్తులిప్పటికిని ఆయాజ్ఞనుప్రత్యక్షముపరిపాలించుచున్నారు. మ. ఘ. వ. నిజాంప్రభువుగారుతమసంస్థానముయొక్క న్యాయశాఖాసంస్కరణ కార్యభారమును అప్పగించుటకు తగినప్రధాన న్యాయమూర్తినినిర్ణయించుటలో ఎంతో జాగ్రత్తగ ఆలోచించి సంగతి ప్రభువుగారు ప్రత్యేకశ్రద్ధవహించుటచే నాకు తెలియును. ... వారు గొప్పకీర్తిగాంచిన ... చెందినటువంటి వారు తమరిరాష్ట్రమునకు వచ్చియుండినపుడు వారిని ఇండియా ప్రభుత్వమునకు రిపోర్టుచేసి సిఫారసును అడుగగోరిరి ఇండియా ప్రభుత్వమువారు సిఫారసు చేసిన అభ్యర్థులయోగ్యతలను విద్యను ఎంతో జాగ్రత్తగా పరిశీలించినట్లు విచారించినతర్వాత ప్రభువుగారు అన్నిటిలో గొప్పగౌరవముగల అడ్వొకేటుఅగుగౌరవనీయులగు మిర్జా సమీయుల్లాబేగుగారినినిర్ణయించిరి. ఇండియా ప్రభుత్వమువారు వీరిని ఇదివరకే హైదరాబాద్ ప్రధాన న్యాయస్థానమునకు న్యాయమూర్తిగానియోగింపదలచియుండిరి. అందుచే గౌరవనీయులగు మిర్జాగారుమాటిమాటికి పోవలసివచ్చినిర్ణయించుకోవలసియుండెను. తుదకు హైదరాబాదు రాష్ట్రము వదలి ... నిజాంగారిరాష్ట్రమునకు వచ్చెనని స్పష్టమైన ... యెను. ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తి పదవిని నిర్వహించిన నవాబ్ మిర్జాయార్‌జంగుబహాదర్ అనుబిరుదము చేత్యవహరించబడుచున్నారు. తర్వాతజరిగినదానినిజట్టిమాచినచో మిర్జాయార్‌జంగుబహాదర్ గారు ఏవిధముగ ప్రభువుగారు తమయందుంచినవిశ్వాసమునకుతగినట్లు ప్రవర్తించిరో తెలియగలదు. ప్రధాన న్యాయమూర్తి గారిబల్లపై నిజాం గారిన్యాయశాఖాధికారులలో ఎవరుఎవరైనది నెలనెలకు అతడు చేయు పనియేమిటైనది మాడగనే తెల్పు ఒకపత్రము ఎంతోనేర్పుతో తయారుచేయబడినది గలదు.

ఇప్పుడు ఉన్నత న్యాయస్థానములో పదునారుగురు న్యాయమూర్తులున్నారు. వారందరి గుణశీలములును, విద్యయును ప్రజలవిశ్వాసమును చూరగొనగలిగినవి. ఉన్నత న్యాయస్థానము చేయు తుది తీర్పులపైనను, అజ్ఞలపైనను మరియు, బ్రిటిష్ ఇండియాలో ఉన్నతన్యాయస్థానముల తీర్పులపై మురాఫాలు ప్రివీకౌన్సిలులోని సార్వభౌముని జుడిషియలుకమిటీకిపోవునట్లె మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి జుడిషియలుకమిటీకిపోవును నిజాం ప్రభువుగారి జుడిషియలుకమిటీలో సాధారణముగా ఇదివరకె న్యాయాధిపతులుగనుండి సమర్థతనీతిగుణవంతులనియు రూఢిపడినవారలే ప్రభువుగారికి సలహానిచ్చుఅధికారులుగనుందురు మన న్యాయస్థానములు అన్నిటికంటె చిన్నది మొదలు అన్నిటికంటెపెద్దదానివరకు కార్యనిర్వాహకశాఖలోని ఏఅధికారియొక్క అజ్ఞలకుగాని బంధించబడక స్వతంత్రమైయున్నవని వేరె చెప్పనక్కరలేదు.


ఇప్పటిప్రభువుగారికి పూర్వము శైశవదశలో నుండిన న్యాయశాఖ యిప్పుడు మంచిపటుత్వమును పొందినది ... లలో ప్రధాన నగరములోను, జిల్లాలలోను పేరుపమాత్రము ఉన్నత న్యాయస్థానము యొక్క పర్యవేక్షణక్రింద జనులచే నడుపబడుచుండెను. న్యాయ పాఠశాలలలో విద్యార్థులు ఉన్నతన్యాయస్థానముచే జరుపబడు "ప్లీడరీ"మరియు"జుడిషియల్" "పరీక్షలకు తయారుచేసి పంపబడుచుండెడివారు.

తుపాకిమందుపై నిబంధన

హైదరాబాదు, ఫర్వర్ది ౯

పోలీసు సదరు నాజంగారిట్లు ఆజ్ఞాపించుచున్నారు —

"దేశీయ (బారూత్) తుపాకిమందు అమ్మకైసెన్సుపొందినవారు తమవద్ద ౨౦౦ పండ్లు పొందకన్న ఎక్కువమందుంచరాదు. మొత్తముపై సంవత్సరమొత్తములో లైసెన్సుదారుడు ౧ వేయి పౌనులకంటె ఎక్కువ (బారూత్)మందు అమ్మరాదు."



హైదరాబాదులో మోటారులసమ్మె

హైద్రాబాదు-సికింద్రాబాదు మోటారుల సంఘాధ్యక్షుడిట్లు తన అభిప్రాయమును తెల్పెను —

"మేము సుమారు రెండుసంవత్సరములనుండి మాప్రతినిధిద్వారా ప్రభుత్వమువారితో సంప్రదింపులు జరుపుచున్నాము. కానిమాదురదృష్టమున మాశ్రమ ఫలించుటలేదు. వానిని విపులముగా విమర్శించుట అనావశ్యకము. తెలుపుదును ఒకవిధమున మాజీవనోపాధిమార్గము అంతరించినది. రిజిష్ట్రేషన్ ఫీసులను హెచ్చించి వసూలుచేయ మొదలిడినారు ఈపన్నులేగాక అనవసరమయిన ఇతరపన్నులుగూడా మామీద విధించినారు. మేము ప్రస్తుతము ౧౩ కోరికల కోరియున్నాము ఆ గడువు ముఖ్యములు "మాసంఘమునావారి చేయుట మా బస్సుల రాకపోకలకై రూటులన్ని యొసవదలుట, ప్రభుత్వమువారు విధించినపన్నులపునర్విమర్శించుట" మేమెంత మొరపెట్టుకొన్నను ప్రభుత్వమువారు దృక్పథము మార్చుకొనుటలేదు.

పోలీసుశాఖమంత్రిగారికుండి ఫిబ్రవరి ౧౯వ తేదీనాడు సాయంత్రం ౫౦ ౫-౩౦ లకు ఒక మురాశిలా పైసంఘమువారిపేర ప్రాయగా దానినిగురించి ఆలోచించుటకు ఆదేరోజు సాయంత్రం ౫ ౯-౩౦ లకు సమ్మెదారుల నొక సమావేశము జరిగెను అందిట్లు తీర్మానింపబడెను. సమ్మెదారులకోరికలు నెరవేర్చుటలో ప్రభుత్వవిధానమునకు భంగకరముగాదు కాని మోటారుచట్టములో కొన్ని చిల్లరదఫాలుమాత్రము పునర్విమర్శ చేయవలసియుండును ఇది సాధ్యముకాదా ఇదియునుగాక మురాసిలా ఆద్వారా వ్యవహారము జరుపుచు కాలాతీతము చేయుటకంటె మమ్ము సమక్షములో సంప్రదింపులు జరుపుటకవకాశమిచ్చిన వ్యవహారపరిష్కారము తొందరలో జరిగిపోవును. సమ్మె శాంతికరమున్నది.

మొత్తము మోటారుయజమానులు హైదరాబాదు కేషనరు సమావేశమై దెబ్బసమునుండి ఎల్లప్పుడు దూరముగానుండవలెనని హెచ్చరించుకొనిరి దానికి వారందరును ఏకీభవించుచు గౌరవప్రదమగు సమాధానము ఒడబడునంతవరకు మేము ఈసమ్మెయందు హృదయపూర్వకముగా పాల్గొని సంఘసేవచేయుదుమని గొప్ప కంఠధ్వనితో వాగ్దానము చేసిరి.

హైదరాబాదు-సికింద్రాబాదు మోటారు సంఘమువారు తిరిగి ఇట్లు ప్రకటించుచున్నారు

"ఫిబ్రవరి ౧౯వ తేదినాడు మాప్రతినిధియగు మౌల్వీ ఫతేహుల్లాగారుపోలీసుశాఖమంత్రియగు మిస్టర్ టి జె టాస్కరుగారితో ప్రస్తుతసమ్మె గురించి సంభాషించిరి వీరు సంభాషించినటుల సమ్మెదారుల సంఘమునకు తెల్పియున్నారు.

అదేరోజు మోటారుయజమానులు, డ్రైవర్లు నొకచో సమావేశమైరి బొంబాయి టెక్సీ డ్రైవర్లసంఘమువారు ఈసంఘమువారిని ప్రశంసించుచు, తంతిద్వారా తమఆదేశమును విన్నటిరోజు పంపియున్నారు.

ఆంధ్రబాలికాపాఠశాల, గొల్లకిడికి

హైద్రాబాదు ౧౭-౨-౩౭

మహఘనత శ్రీశ్రీ నైజాంగారి సిల్వర్ జూబిలీమహోత్సవసందర్భమున శ్రీయుత మిస్టర్ జి రఘునాథమల్ బ్యాంకర్ గారు ఆంధ్రబాలికాపాఠశాల, గొల్లకిడికి బాలికలకు మిఠాయికొరకు ౧౦ రూపాయలుపంపి, మరియు వార్డు కమీషనర్ బి ఏ ఎల్ ఎం బి శ్రీయుత బి రామకిషన్ రావుగారు పెహాకాల బాలికలకు మిఠాయిన్ని పంపిణీ చేసియున్నారు. కావున వీరలకు పాఠశాలపక్షమునుండి అనేకములుగా కృతజ్ఞతావందనములర్పించుచున్నాము.

"హైదరాబాదుపైనీర్"

ఒక సంవత్సరకాలములోనే అద్భుతాభివృద్ధి

౧౯౩౬ సంవత్సరము డిసెంబరు ఆఖరువరకు పూర్తిఅయినసంవత్సరములో యీకంపెనీ యొక్క అభివృద్ధి చాలా ప్రశంసార్హమైనది. యింతవరకు ౯ లక్షలరూపాయల వ్యాపారము చేసి ౬ లక్షలరూపాయలవరకు సెలవు చేసినది ఈకంపెనీయొక్క మొదటిపాలసీ ౧౯౩౬ ఏప్రిలు ౧౯వ తేదీన యివ్వబడెను దీనిని బట్టిచూడగా నెల ౧ కి లక్షరూపాయిల వ్యాపారముచేసినట్లు రూఢియగుచున్నది.

ఈకంపెనీ మొదట స్థాపించినప్పుడు ఒక హెడ్డాఫీసుతప్ప మరెచ్చట పనిచేయువారు లేకుండిరి. యింతకొలదికాలములో కంపెనీ యొక్క ఉద్యోగశాఖలమితముగా పెరిగి, దినదినాభివృద్ధినొంది, వ్యాపారమువైశాల్యముచున్నది. ఈరాష్ట్రప్రజలకొరకై యీసంస్థ చేయుచున్న పని చాలకొనియాడదగినది. బీదలు మొదలు ధనికులవరకు అందరికి పనికివచ్చు బీమాపద్ధతులు సర్వజనామోదనీయముగా యున్నవి.

ఈకంపెనీవారు తమఉద్యోగశాఖలనింకను అభివృద్ధిపరచ సంకల్పించియున్నారు ఇందువలన మరికంపెనీవ్యాపారాభివృద్ధి గాంచుటయేగాక, అనేకులవ్యక్తులకు యువకులకు నిశ్చయమైనజీవితాధారము కాగలదు.

సమర్థమైన యాజమాన్యమున యీస్వదేశీసంస్థ యీసంవత్సరము యింకను ఎక్కువ అభివృద్ధిని చూపగలదని నమ్ముచున్నాము.

"రజతోత్సవము"

[విలేఖరి]

హైదరాబాదులో నొకతెలుగుపత్రికను మహఘనత నిజాంప్రభువుగారి రజతోత్సవ సందర్భమున ప్రారంభించుటకై శ్రీయుత భోగ్గంపల్లి వేంకటయ్య గారు అనుజ్ఞకోరుచు ౧౯౩౬ డిసెంబరు ౧౯వ తారీఖున విజ్ఞప్తి పంపుకొనియుండిరి అందు తాను వెలయించు పత్రికలో రాజకీయ, మతసంబంధమైన ఎట్టివిషయములను గాని ప్రకటించననియు, కేవలము వ్యవసాయ, సహకార, వర్తక, పరిశ్రమ, విద్యలవిషయములు మాత్రమే పత్రిక యొక్క ఉద్దేశ్యములనియు స్పష్టపరచియుండిరి. తానుముల్కీవనియు, తనకుభూములు ఇందు ఈరాష్ట్రమందుగలవనియు తెలిపిరి ఈభాగ్యనగరమందు తెలుగుదినపత్రికలు 3-౪ఉండుట అనవసరమనియు వ్రాసిరి దీనికి జవాబుగ ౧౬-మెహర్ ౧౩౪౫ఫ సిపార్ సాగల మురాసిలాపై సెక్రటరీ ఉమూరీమదద్గారియగు జనాబ్ మీర్ అలియార్ జంగ్ గారినుండి రెండు రూపాయలటిక్కెట్టును పత్రమునకంటించిపంపవలెనని జ్ఞాపకము చేయబడెను టిక్కెట్టుకై రెండురూపాయలు చప్రాసీద్వారా ౧౭ మెహర్ ౧౩౪౫ఫ నాడు పంపబడెను ౨౦ మెహర్ ౧౩౪౫ఫ నాడు మరల ప్రభుత్వశాఖనుండి రూపాయలుకాదు టిక్కెట్లుపంపవలెనని జవాబు వ్రాయబడెను రెండవసారి టిక్కెట్లు పంపబడెను కొన్నిరోజులతర్వాత దరఖాస్తుదారుడు నగరరక్షకశాఖసదర్ అమీన్ గారివద్దకు పిలిపింపబడెను అక్కడనేవో అనగదలచినవిషయములనడిగికొనిరి కొన్నిరోజులతర్వాత ౨౫ ఇస్ఫందార్ ౧౩౪౫ఫ నాడు దరఖాస్తుదారుడు తనదరఖాస్తువిషయమై జ్ఞాపకము చేసి రజతోత్సవము సమీపించుచున్నదనియు త్వరగ అనుజ్ఞదయచేయవలసినదనియు వేడెను ౭ ఫర్వర్ది ౧౩౪౬ఫ సిపార్ ౧౧౯౩ పత్రము మీర్ అలియార్ ఖానుగారినుండి వచ్చెను కోరబడిన దినపత్రికకనుమతినీయ వీలులేదని అందుజవాబు ఉండెను. ఇట్లుదినపత్రిక వ్యవహారమొకటి ముగిసినది

బియ్యముగింజపై నిజాం ప్రభువుగారి బిరుదములు

హైద్రాబాదు, ఫిబ్రవరి ౧౪ —

నవాబు కమాల్ యార్జంగు బహదూరుగారి యిలాకాలోని కమారెడ్డి గ్రామ గ్రాంట్ యిన్‌స్పెక్టర్ పరిశ్తేదారుయగు సయ్యదుఖలీలు హైదరుగారు ఒక బియ్యముగింజపై నిజాం ప్రభువుశ్రీవారి బిరుదులు ఆంగ్లేయభాషలో వ్రాసియున్నారు దీనిని నవాబు కాజంయార్జంగు బహదూరు గారిద్వారా నిజాంప్రభువుశ్రీవారికి నజరానాగాసమర్పించనున్నారని తెలియుచున్నది ఆ బియ్యముగింజను ఒకసీసాలో భద్రపరచియున్నారు దీనివెంట భూతఅద్దము నొకటియుండును ఈఅద్దముద్వారా కామాలు, డాషులు ఫుల్‌స్టాపులు, బ్రాకెట్లుగాక మొత్తము అక్షరాలు ౨౨౬ కనపడగలవు బియ్యముగింజను అద్దమును ఒకమఖమల్ పెట్టెలో భద్రపరచబడియున్నవి

నిజాం ప్రభువశ్రీవారి ౨౫ ఏండ్ల పరిపాలనము

హైదరాబాదు ఫిబ్రవరి ౧౪ —

నిజాంప్రభువశ్రీవారి ౨౫ ఏండ్ల పరిపాలనవివరములుగల నొకపుస్తకము ఉర్దూ, ఆంగ్లేయము, ఆంధ్రము, మహారాష్ట్రము కన్నడభాషలలో ప్రభుత్వప్రకటనశాఖనుండి వెలువడును దీనిలో అసఫీవంశములో ఏడవరాజగు మనరాజుగారి పరిపాలనములో జరిగినఅభివృద్ధి వర్ణించబడియున్నది.



శ్రీయుత రామచంద్రనాయకుగారు

ఎం ఏ, బార్-అట్-లా

[సింహము]

శ్రీయుత రామచంద్రనాయకు ఎం ఏ బార్-అట్-లాగారిని ౧౯౩౬ సెప్టెంబరు ౨౯ వతేదీనుండి వారిని నిజాంరాష్ట్రేతరము లకు పోవుటకు ప్రభుత్వముచె నిషేధింపబడెను కాని ఆట్టి నిషేధపుటుత్తరవు ఆనరబుల్ ప్రెసిడెంటు బహద్దురుగారు రద్దుపరచిరి

వింతలు విశేషములు

దయ్యమును ప్రేమించుట- భార్య విడాకులుపొందుట

ఫ్రెంచిడైవోర్సుకోర్టు [విడాకుల కేసుల విచారణకోర్టు] ఇటీవలనే ఒక వింతకేసును పరిష్కరించినది. ఒక ఆంగ్లేయుడొక ఫ్రెంచియువతిని పెండ్లాడెను. అతనికి మంచిఆస్తివచ్చెను. అంతవారలు లాయిర్ రాష్ట్రములో చేరిన ఒక పెద్దసౌధమును అద్దెకుపుచ్చుకొనిరి. ఆసౌధాగ్రభాగమునకు ఒకసుందరిదయ్యము వచ్చుచు పురుషులచిత్తములను తనఅందముతో ఆకర్షించుచుండునని వాడుకయుండెను. ఆసుందరి వ్యభిచరించుచున్నదను అనుమానముతో భర్త ఆమెను ౧౦౦ ఏండ్లక్రిందట చంపియుండెనందురు. ఈ వాడుక వట్టిప్రొద్దుపోనిమాటయని నవదంపతులు మొదటతలచిరి. కాని కాలక్రమమున నిజమనిపించెను. పాపమా ఆంగ్లయువకుడు ఫ్రెంచియువతి పడకనువదలి డాబ మీదికిపోయి వెన్నెలలోనుండువాడు. ఒకరోజతడు స్పష్టముగా భార్యతో తాను ఆసుందరి దయ్యమును ప్రేమించుచుంటిననియు తనకువేరేప్రపంచమే అక్కరలేదనియు చెప్పెను. డాక్టర్లు, వకీళ్లు, మిత్రులు ఎవరేమిచేసినను అతనిచిత్తము చలించలేదు. తుదకు ఫ్రెంచియువతి విడాకులకై దావాచేసెను. అందరును ఈదావాలో యువతి గెలుచునాయని ఆశ్చర్యపడుచుండ న్యాయాధిపతి “ఆభర్త ప్రేమించినది దయ్యమైనను, భార్యకు కలుగుచున్నకష్టము నిజమైన మనిషిని ప్రేమించుచుండినఎంతో అంతకంటె తక్కువకాదు” అని విడాకులకు ఆజ్ఞ ఇచ్చెను.

చెఱసాలలో బాలుడు బాలికగా మారుచుండుట

అమెరికాసంయుక్త రాష్ట్రములో ఫ్రాంక్లిన్ చెఱసాలలో ౧౭ ఏండ్లవయస్సుగల వాడొకడు నెమ్మదిగా స్త్రీలక్షణములనుపొందుచుండెను. అతని ప్రవర్తన సరిగాలేదని అనుమానించి అతనిని చెఱసాలకంపియుండిరి. అక్కడ బాలికలకువలె మృదుతరకంఠస్వరమును, దీర్ఘములును పట్టువలె మృదువులునునగు తలవెంట్రుకలును, కోమలమృదుచర్మమును ఏర్పడెను. అందుపైనతడు తనతల్లికి జాబువ్రాసికొనెను. డాక్టర్లు ఇప్పుడప్పుడే ఏవియుచేయ వీలులేదనియు బాలుడెట్లగునో చూడవలెననియు చెప్పుచున్నారు.

భార్యను వాయిదాలపై అమ్ముట

అల్జియర్సులో విశ్వబ్రాహ్మణుడగు జీన్ రిజో అనువతడు ఫెర్నాండుసేయలను వతనిని రివాల్వరుతో చంపినందున అరెస్టుచేయబడెను. అతడు పోలీసులకు తెలిపినవిషయములలో ఒక వింతచేరము బైటపడెను. రిజో వ్యభిచారియై తన భార్యను బాధలుపెట్టుచు ఏడ్పించుచుండెను. ఇట్లుండ ఆభార్యను ఫెర్నాండు కనబడి ఆమెను ప్రేమించగా ఆమెయు ఒప్పుకొనెను. ఈసంగతి రిజోకు తెలిపి ఫెర్నాండును ౨౦౦ ఫ్రాంకులకు కొని ఎటూ చెడిన భార్యచెడక నేచెడినది దానిదమ్మిడి దక్కెందుకు సంపాదించరాదనుకొని అతనికిప్పుడైన సరేననిఅతడు ౧౦౦౦ ఫ్రాంకులకు అమ్మెను. ఇరంరయు వాయిదాలలో తీర్చునట్లును, మొదటివాయిదా చెల్లించినవెంటనే ఆ స్త్రీని అప్పగించునట్లును ఏర్పాటుచేసికొనబడెను. మొదటి వాయిదాచెల్లించి ఫెర్నాండు ఆ స్త్రీని కొనిపోయెను. కాని కొన్నివాయిదాలు కట్టిన కాని తర్వాత ఉద్యోగము ఊడి చేతిలోపైకములేనందువలన సరిగ కట్టలేదు. రిజో అతనిని హెచ్చరించగా గడువుకోరెను. దానిపై రిజో అతనినితనయింటికిరమ్మనెను. ఫెర్నాండు బాకీతీర్చుటకు గడువు హెచ్చింతురనిపోయి అక్కడిపోయి రివాల్వరుదెబ్బ తినిచచ్చెను. పైగా రిజో పోలీసువారితో “బాకీవాయిదాలు సరిగా చెల్లించనివారలనందరిని నేనిట్లేచేయుదును. అతడు నాభార్యను తీసికొనిపోయి నేను పోనియిచ్చినవస్తువువలెనే ఖరీదిచ్చినచాలునని అంగీకరించినాను. అతడు ఖరీదియలేకపోయెను. నేనతనిని న్యాయస్థానమునకు లాగలేకపోతిని. కనుక మిగిలియున్న ఒకటేమార్గ మవలంబించినాను” అనిఅనెను.

భర్తలను అమ్ము దేశము

మలయాద్వీపములో పతంగ్ పర్వతప్రాంతములలో స్త్రీలు తమభర్తలను క్యాటిలవలె అమ్ముచున్నారు. నానాతీరుఅధరలున్నవి. అందమైనబాలురైనచో ౨౦౦౦ సులు [దాదాపు మూడునాలుగు వందల రూపాయలు] ఖరీదు. స్త్రీయేకష్టపడిపనిచేసి పెండ్లిఖర్చుభరించునట. భర్తకువేరేగతిలేక వివాహమునకై ఇష్టపడునట. స్త్రీలు అబలలని దౌర్జన్యము చేయుచుండువారలకు మంచిదెబ్బ!

న్యాయశాఖలో క్రొత్త సభ్యులు

జ్యోడిషియల్ కమిటీలో శ్రీ శేషగిరిరావుగారి సభ్యత్వము పూర్తియగుటచే, హైకోర్టు న్యాయమూర్తి యగు రాజాబహద్దరు రాయ్ విశ్వేశ్వర నాథ్ గారిని నియమించినారు. అదాలతు ఖఫీఫా (హైదరాబాదు) ప్రధాన న్యాయాధికారియగు మౌల్వీ అబుసయ్యదు మిర్జాగారిని ఏర్పరచబడినది.

"శివలీలలు"

శ్రీశారదానువినోదినీసభవారిచే సికింద్రాబాదు దండు పెంటయ్యగారి కాంపౌండునందు ౧౦-౨-౩౭ బుధవారము "శివలీలలు" అను నాటకము ప్రదర్శింపబడెను-సుమారు తొమ్మిది-తొమ్మిదిన్నర వరకే తమ కార్యక్రమము ఆరంభించియున్నందున తెరనాటకాలలో జరుగుతీరు ఆలస్యము జరుగకపోవుట ఈవినోదినీ సభవారిలో ముదటి విశేషము-ఇందు స్త్రీభూమికలు స్త్రీలును, పురుషభూమికలు పురుషులును ధరించి -స్త్రీలు కొన్ని సమయములందు ముఖ్యమైనపాత్రలలో పురుషపాత్రలు ధరించి కనుపడిరి-నారదుడు, మన్మథుడు అందుముఖ్యులు-తరుచుగా మనము తెలుగునాటకములలో గాంచుచున్న సంస్కృతపదాడంబరము, దీర్ఘసమాసములు, అనంగాంగవర్ణనలు గుప్పితేని, ప్రేక్షకుని విసుగెత్తించుపద్ధతి విరళం

త్వరలో సికింద్రాబాదు రాజేశ్వరటాకీసులో ప్రదర్శింపనున్న "సారంగధర" తెలుగుటాకీలో వివాహదృశ్యము.

సారముగా విద్యుద్దీపములు ప్రసరింపచేయుటలోను, ప్రేక్షకులహృదయముల నాకర్షించునట్లు సీనులు అమర్చుటలోను ఈవినోదినీసభవారు మిక్కిలి నేర్పరులనుటలో సంశయము లేదు-చూచితిరనలయు నేగాని వర్ణనకు శోభించాలదు. ఈ కంపెనీవారు ప్రత్యేకించుకొనిన దుస్తులు విద్యుద్దీపములకు మాత్రమే మెరిసిపోవునవిగాక విలువ గలిగినవై యున్నవి-శైరు వర్క్సులు, సినిమాలో వలె భ్రమింపజేయును-ఈ లక్షణములను బట్టి మాడ ఈవినోదినీసభవారు మంచిసమ్మేళనముతో, మంచికట్టుబాట్లతో నున్నారని వేరుగ చెప్పనే బయల్పడుచున్నది.

పై నాటకములో ప్రదర్శించిన డ్యాన్సు మిక్కిలి కొనియాడదగినది-ఈడ్యాన్సేగనుక రాజదర్బారునందే జరిగియుండిన మరింతవన్నె తేగలిగెడిది-ఈవినోదినీసభవారిలో భావి అభివృద్ధికి ఎంతో తావుగలదు-మొత్తముపై ఈసినిమాకాలములో, సంఘములులేక కేవలము కంట్రాక్టరు

త్వరలో సికింద్రాబాదు రాజేశ్వర టాకీసులో ప్రదర్శింపనున్న "సారంగధర" తెలుగుటాకీలో చిత్రాంగి విచారదృశ్యము.

త్వరలో సికింద్రాబాదు రాజేశ్వరటాకీసులో ప్రదర్శింపనున్న "సారంగధర" తెలుగుటాకీలో ... ?

భింపక, కేవలమాంధ్రభాషలో. సుబోధకమైన పదములతో కథనునడిపించిరి-నాటకమంతయు కంఠపాఠము చేసికొని, అందలి అర్థమును గ్రహించక, రంగమున ప్రవేశించి, ఏసందర్భమునందెట్లు నటించవలెనో, తనవేషధారణమేమో ఎరుగక ఏవో కొన్ని మాటలు పాఠము ఒప్పచెప్పినట్లు, ఈ ప్రదర్శనములో ప్రధానభూమికలలో కనుపించలేదు-పైలోటు బొట్లు తెలిసిన భూమికలలో నున్నను, ముఖ్యలేపనకును ముఖ్యమైనప్పుడు అంతగా పాటించక అనిపించియుండదు-ఈ ప్రదర్శనములో ... కొన్ని సమయములలో ముఖ్య ... ప్రధాన ... ప్రాధాన్యము ... అసత్యము లేదు ... అమర్చుటలోను సందర్భను

లపై ఆధారపడియున్న నటులుగల ఈకాలములో ఈసభవారు ఒక సంఘముగా బయలుదేరి ఎల్లెడల మెప్పులందుచు, విజయవంతముగా తమ కర్తవ్యము నెరవేర్చుచున్నందులకు, మిక్కిలి సంతోషించవలెను-ఈమండలివారు కేవలము జీవనోపాధికై నాట్యకళను పోషించుటకు కృషి చేయుచున్నగని నమ్మికతప్పదు.

ఈమండలికి వి. రామయ్యగారు కథపటినాయకుడు, ఈయన చిత్రించినపద్ధతే ఈమండలికి వన్నె తెచ్చినవి-ఈపద్ధతులలో కూడా ఏనాటకమునకైనను అవసరమో వేరువేరుగా చిత్రించియున్నారు-అవివారు బహుచేర్పుగా భావమునకరిపోవునట్లుగా రంగమునందు వస్తువులలో చాలా అనుభవము కలిగియున్నారు. వేదముల వినిమాలోవలె నుండును, మించియుండును.

కథా కల్లోలిని

౨

మనోహరమైన కథలు—అందమైనశైలి. సుందర వర్ణనలు నూతనపద్ధతి కవిత ౧౫౦ పుటలు. కవి. అమింగల వేంకట సుబ్రహ్మణ్యశర్మగారు. వెల ౬ అణాలు మాత్రమే. గోలకొండపత్రికా చందాదారులకు ౪ అణాలు మాత్రమే.

గోలకొండ పత్రికాకార్యాలయము

లో దొరకును.

సున్నము వేయించుటకు

1. రాతిసున్నపు పాలగచ్చు చాల ప్రియముగాను, కష్టముతోను తయారగును. కాని బలపపురాతి పాలగచ్చు చాల చౌక, సులభముగా తయారవును.
2. రాతిసున్నపు పాలగచ్చు త్వరలో నల్లగాగాని, ఎరుపుగాగాని రంగుమారును. బలపపురాతి పాలగచ్చు పాలవలె తెల్లగా నేయుండును.
3. రాతిసున్నపు పాలగచ్చుమీద ఉమ్మి మొదలైనవి పడినయెడల అమరకలు పోవు. బలపపురాతి పాలగచ్చుకు మరల సున్నము అవసరములేదు. తెలుపు అట్లేయుండును.

వివరములకు, సమాచారమునకు:—

హైదరాబాదు మార్బుల్ వర్క్సు

కోచఫ్ సీజంగు Sadr & Co, హైదరాబాదు-దక్కన్.

||| ఆర్టలిన్ |||

షర్టింగులగురించి ... ము

అన్ని పెద్దదుకా ... ను

ప్రశస్తమైనవి:

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	నెల	...	...
ఇతరులకు	"	"	౨-౦-౦

భగత్ లాల్ నారాయణ్ జీ

అత్తరు వ్యాపారులు

మహబూబ్ మార్కెట్, హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయ పిల్లీలు అన్ని మొదలగునవి అమ్మబడును.

మరట్వాడా వార్తలు

ప్రభుత్వమునకు రైతులవిన్నపము

సిర్మాణశాఖమంత్రిగారి పర్యటన

రాయచూరు ఫర్వర్దీ ౭ —

నిర్మాణశాఖమంత్రియగు రాజ్వంతు రాజా శ్యామరాజ బహద్దురుగారు మహబూబునగరము మీదుగా, మహబూబునగరము మండలాధికారి మరియు నిర్మాణశాఖ ఉపదష్ట(మొహితెమిం) గార్లతో కృష్ణాస్టేషన్ నుండి ౧౨కేలఖ ఇష్టం చారు ౨౧వతేది రాయచూరు విజయముచేసిరి రజతోత్సవచిహ్నముగ నిర్మించుచున్న, నిర్మించినభవనముల పరిశీలించి రాత్రి ౧౦ గంటలవరకు బసచేసుకొనిరి

మసునాడు దేవదుర్గరు వృత్తపరిశ్రమను పరీక్షించి అటనుండి మాన్వి, సింధునూరు, గంగావతితాలూకాలకు మోటారుపై వెళ్లిరి. అచటర జతోత్సవచిహ్నముగ నిర్మించినరోడ్లను భవనములను పరిశీలించుచు, ౨౦వతేదీ తిరిగి రాయచూరునకు విజయముచేసిరి ౨౫వ తేది గద్వాల రోడ్డునుతిలకించి ౨౭వ తేది కృష్ణారోడ్డుమీదుగా హైదరాబాదు వలంకరించిరి

ఈరోజులలో రాయచూరులో పట్టణకళ అవతరించియున్నది. నీళ్లకుళాయిలు విద్యుద్దీపములు, తంతి, మురుగుదొడ్లు, కొళ్వాలపరిశుభ్రత మొదలగు అన్ని విషయములందు మంచిఏర్పాట్లుగలవు చిన్న ఇండ్లు, భవనములుకూడా ఆధునికపద్ధతిలో నిర్మించుచున్నారు. మోటారులసంఖ్య హెచ్చుట శోభకుమరింత కారణమవచ్చును పార్కులు పట్టణమునకు కళ కలిగించినవి. కాని పట్టణమునకు ముఖ్యమగువీధులుమాత్రము రెండుచుండుకూడా పోవంతటి ఇరుకుగానున్నవి రోడ్లమీదిదుమ్ము చే బాటసారులప్రాణములు తల్లడిల్లును మోటరు వెళ్లినతర్వాత కొంతకాలమువరకుదుమ్ము లేచుచుండును ఈ యిబ్బంది నిర్మాణశాఖమంత్రిగారి దృక్పథమునకువచ్చియుండును. స్టేషన్ నుండి ఒంటో ఒస్తువరకు సిమెంటులేక డాంబరురోడ్డు నిర్మించుటచేతను, కిమాటిదర్వాజనుండి చౌకువరకు రోడ్డు వైశాల్యము చేయుటచేతను పైఇబ్బందులు తొలగిపోవును. పైవిధముగ నిర్మాణములు జరిగిన ఎడల పట్టణమునకుపలయు సౌకర్యములు రాయచూరునకు లభించినట్లే. ఈవిషయమై రైతులందరుకలసి ప్రభుత్వమునకు నివేదింతురని తెలియుచున్నది.

ఖాస్గీమోటారులు నడుపుటకు అనుమతి

బీదరు; ఫర్వర్ది ౩:—

దక్కన్ మోటారుసర్వీసువారు హళీఖేడు వెళ్లండి, హమ్నాబాదు చట్గోపమొదలగు గ్రామములకు మోటారుల నడిపించునపుడు ప్రయాణీకుల రాకపోకలలో చాలాసౌకర్యము లుండెడిది సర్కారుబస్సులు వచ్చినప్పటినుండి అట్టిసౌకర్యముల నోచకొనజాలకపోయిరి ప్రయాణికుల సౌకర్యార్థము దక్కన్ మోటారు సర్వీసువారు వందలకొలది(ద్రవ్యము వెచ్చించికొన్నమార్గముల బాగుచేయించి తమబస్సులనడుపుచుండువారు అగోశలు సర్కారుబస్సువారికి పనికిరావు ఖాస్గీబస్సులు నడువనివ్వరు, ఈవిషయమై ఇటీవలదక్కన్ మోటారుసర్వీసు వారు బీదరు మండలాధికారివద్ద తమనష్టములను తెల్పుకొనుచు విజ్ఞప్తిని పెట్టుకొనగా, వారుబాగుచేయించుకొనిన త్రోవలపై నడచుటకు అనుమతి నిచ్చుచు, పైఅధికారులకు తెల్పినారు.

ప్రమాదకరమైన రోడ్డు

ప్లేగు హడావిడి

(స్వ వి)

చిడుగుప్ప ౧౫—౨—౧౯౩౭.

చిడుగుప్ప మొయినొద్దౌలా జాగీరు స్థలములోని పాయిగాజిల్లా. ఇచ్చట సుమారురెండు మాసములనుంచి ప్లేగువ్యాపించియున్నది—జనులెల్లరు సమీపమందుగల మామిడితవములందు కుటీరములు నిర్మించుకొని వాసముజేయుచున్నారు—కటీములవద్దనే వ్యాపారమును, సంతయు జరుగుచున్నది—ప్లేగు యింకనుగలదు—

రోడ్డు ఆవశ్యకత

గ్రామము వ్యాపారస్థలము—జనుల రాకపోకలల్యధికము—ఇచ్చటికి రైల్వేస్టేషన్ ౧౮ మైళ్లున్నది—ఇచ్చటినుండి ఆసుమైళ్లవరకురోడ్డులేదు—ఒడ్లబాటగుండాబస్సులునడుచుచున్నవి—ఇటువంటిస్థలమునకై బస్ సర్వీసువారు చిన్న మోటారులుసిద్ధపరచి నడుపుచున్నారు—ఈదారి చాలా అపాయకరముగనున్నది, రోడ్డునిర్మాణము అవసరమని యిచ్చటిజనుల అభిప్రాయము—

ఆర్యసమాజ మందిరము

ఇచ్చట ఆర్యసమాజమందిరమును పునరుద్ధరించుచున్నారు—మందిరమునందు రాళ్లనుపచుటకు శికిందాబాదు ఒట్టలవర్తకులు ధనసహాయము చేసియున్నారు— వీరెంతయో ప్రశంసనీయులు—

బెంగాలు నాగపూరు రైల్వేలో సమ్మె ముగియుట

వి వి గిరిగారు మదరాసు శాసనసభకు బొబ్బిలిరాజాగారితో పోటీచేయుచు ఎట్లురా గెలిచెదమని ఏమాత్రముచింతించక, బెంగాలు నాగపూరు రైల్వేసమ్మెలో చేరిన పనివాండ్ర కొరకదరి చేర్చుటకై అధికారులతో ఎన్నియో రాయబారములు చేసి తుదకు సదరురైల్వే భారతకార్మిక కార్యనిర్వాహక సంఘమువారిని ౯ ఫిబ్రవరినాటిరాత్రి ౧౦ గంటలకు సమ్మె చాలించుటకు కార్మికులకుకోరు తీర్మానముచాలించబడెను. ఇపుడు ఆమోదించబడిన షరతులప్రకారము ఫిబ్రవరి ౧౫వ తేదిగాని,అంతకుముందుగాని పనిలోచేరదలచిన సమ్మెదారులకు ఎట్టిదర్యయు కైకొనకుండ, ఇదివరలో చేసిన సర్వీసులకుగాని,ప్రావిడెంటుఫండుకుగాని, గ్రాట్యూయిటీకిగాని ఎట్టిభంగము లేకుండ రైల్వేఅధికారులు చేర్చుకొందురు—కాని సమ్మెలో నుండినరోజులు జీతములేని సెలవుదినములుగ పరిగణించబడును. ఈతీర్మానము ఖరగ్పూరులో ౧౦ఫిబ్రవరి మధ్యాహ్నము పనివాండ్ర బహిరంగసభలో వి వి గిరిగారిచేతనే ప్రతిపాదితమై ఆమోదించబడెను ఇట్లు ౩౨౫౦ మైళ్ల విస్తీర్ణములో వ్యాపించి ౧౨ వారములు సాగినసమ్మె ముగిసినందుకు పలువురు గిరిగారినభినందించుచున్నారు కాని, సమ్మెముగించుటకుపూర్వము గిరిగారు ఏజంటునడిగిన షరతులపూర్తిగ తెలియునంతవరకు ఏజంటు పూర్వము చేసిన ప్రకటనతో సమ్మెచాలించక ఇంకనునడిపించి ఇపుడుచాలించినందుకు గిరిగారు కార్మికులకు అదనముగ నేమిసంపాదించిరో తెలియుటలేదు.

ఫిబ్రవరి ౧౧వతేదినాడు రైల్వేఏజంటుచేసిన ఒకప్రకటనలో జనవరి ౧౫వతేదినాడే సమ్మెచాలించియుండిన ఏమిలాభము పొందియుందురో అంతకంటె ఎక్కువలాభమును సమ్మెకట్టినఉద్యోగులు గిరిగారిఆజ్ఞప్రకారము ౧౧ ఫిబ్రవరివరకు సమ్మెసాగించుటచే పొందియుండలేదని చెప్పిరి. ఈ ముక్కాఏజంటుకుగిరిగారు గెలిచెనమబోవుననుఖండించి, ముందుకునిట్టిసమ్మెలు దయించకుండచేయవలెననిఅభిప్రాయమేమో. మరియు ఇదిగిరిగారి ఈజయము ఇపుడు మదరాసురాష్ట్రములో జరుగుచున్న ఎన్నికలలో బొబ్బిలిరాజాగారితో పోటీలో జయములకు తోడ్పడకుంప చేయవలెనని కాంగ్రెసేతరపక్షమువారు ప్రేరించి ఏజంటుచేచేయించిన ప్రకటనగనుండవచ్చునేమో కనుక నేగిరిగారు ౧౨ఫిబ్రవరినాడు సమాధానముగ నొకప్రకటన గావించిరి అందుప్రస్తుతము తాను ఎన్నికల హడావుడిలోనున్నందువల్ల పూర్తిగసమాధానమిచ్చు అవకాశములేదనియు ఏజంటు అభిప్రాయభేదములనపరచి ఉ యపక్ష ఋజమధ్య సామరస్యము నేర్పడుటకై ప్రయత్నము లు ప్రయత్నము ముంచినపక తప్పదనియు చెప్పిరి.

౧౩-వ పేజి తరువాయి

కు ఉన్న రాంపైల్లపముద్రి తీరప్రాంతములోని జనులపై విద్రోహులు నౌకలపై నుండియు, విమానములపైనుండియు బాంబులనువేసిరి- మలాగాపట్టణలో పొలానివిద్రోహ నౌకలు ఆదేరోజు హోటళ్ళలోని ప్రభుత్వవిమానాశ్రయముపై బాంబులువేసెను-తూర్పువిభాగమున నున్న ఆల్ద్రాలో పెద్ద బజారును ధ్వంసముచేసి ౨౦మందిమరణమువసను ౩౦మందిగాయములకును లోనుచేసెను-౧౧వతేది విద్రోహులు అల్మేరియా హార్బరులో ప్రభుత్వపక్షమునసపై బాంబులువేసిరి.

ఒకచిత్రము

ఇంతఘోరయుద్ధములు అనేకరంగములలో జరుగుచుండ బిజాకేయుయుద్ధరంగములోని కొన్ని పర్వతశిఖరములలో ఇరుపక్షముల సైనికులను రాత్రిపూట భోగిమంటలువేసికొని ఆదున పాదుచు అనుభవించుచున్నారు-

* * * *

యుద్ధనష్టము

క్రిందటివారమునుండి ఇప్పటివరకు మాడ్రిదుప్రభుత్వపక్షమున పోరాడుచున్న అంతర్జాతీయసైనికులలో ౫౦౦౦మంది మరణించిరని విద్రోహపక్షపు పత్రికవాడొకడు చెప్పుచున్నాడు-ఫ్రెంచి, బెల్జియను, రష్యన్, బ్రిటిషు సైనికులశవములు యుద్ధభూమిలో గుట్టలు,గుట్టలుగాపడియున్నవట-ప్రభుత్వ సహాయమునకై ఫ్రెంచి "బ్లైప్లేన్సు"చాలవచ్చినవని ఆయన అనుచున్నాడు-నిన్నవారికోణ వద్దజరిగిన యుద్ధములో ౧౦ప్లైనులను చూచినాడట-

మలాగాయుద్ధము వలన ౫కోట్లపౌనుల నష్టము సంభవించినదని తెలియుచున్నది- పట్టణములో పదవవంతు నాశనమైనదని రాయిటరు ప్రతినిధి వ్రాయుచున్నాడు-

మలాగా యుద్ధములో జర్మనీ, ఇటలీదేశములు విద్రోహులకు సహాయము చేసినందుకు నిరసన తెలుపుచు డెల్వాయో తన్నబాడ్కొన్న ఉపన్యాసములో మలగాతీరముచుట్టు సైనికులను కొఫుంచి ఇటలీయుద్ధనౌకనుండి వేలకొలది సైనికులను విద్రోహులు దించుకొనిరనుచున్నారు జూలైనెలలోకూడ మాడ్రిదుయుద్ధములో విద్రోహులు ఓడిపోయెడివారె కానిజర్మనీ, ఇటలీదేశములు విద్రోహులకు సహాయము చేసినవని

తటస్థవిధానసంఘమువారి నిర్ణయములను అమలుపెట్టుటలోకూడ అలస్యముజరగుచున్నది పోర్చుగల్ మాటిమాటికి అభ్యంతరములు పెట్టుచుత్వరలో ఏపనియు జరుగకుండ అడ్డుతగులుచున్నది ఇంగ్లైఇటలీ జర్మనులను చేయబడుచున్నది.

బెంగాల్ నాగపూరు రైల్వేసమ్మె

క్రొత్తఢిల్లీ ఫిబ్రవరి ౧౭ -

బెంగాలు నాగపూరు సమ్మె సందర్భమున శ్రీ వి- గిరిగారీక్రిందిప్రకటన గావించిరి -

"జనవరి ౨౮ తేదినుండి గౌరవనీయమగు సమాధానకరమగు సంప్రతింపులుజరుగుచున్నవి- సమాధానమునకు విరుద్ధముగ యూనియన్ ప్రయత్నము చేయుచుండిరి పనివాండ్రందరు పట్టుదలతో- శాంతముగానుండవలెను-

శ్రీ వి- గిరిగారికి బి- ఎన్ - రైల్వేవిభాగమునుండి ఒక ముఖ్యమగు స్వదేశమువార్త వచ్చినది-

బెంగాలు నాగపూరు రైల్వే భారత కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ... [illegible]

[illegible]

(తరువాయి)

ఈ యెటో శివసముద్రమును సాధించుటెట్లు? ఏమియును ధైర్యము చెడలేదు కృష్ణదేవరాయలు. రాయలు ముందడుగువేసెనా రాయల సైన్యమున శిక్షకుండయుండిడీదికాదు. ఉపాయము తట్టినది రాయలవారికి. వెంటనే కార్యమునకు పూనుకొనినారు. కావేరీనదినీటిని అన్యమార్గముల మరలించి వదిపెండింపజేయ కాలువలు త్రవ్వించినాడు—కార్యము కష్టమైనదే సందియములేదు కాని, కృష్ణదేవరాయల లక్ష్యము విజయము మీదనే. అవలీల శివసముద్రదుర్గము ఇవతలకాను ఇంతే అతని కీకనబడినది, మిగిలిన చరాచరజగత్తంతయు అతనిదృష్టిపథమున నుండి తొలగించినది రాయల తలమీకొన్న కోదవా! కావేరి దారియిచ్చినది. రాయలవారి సైన్యములు శివసముద్రమును సాధించి యాకోటబురుజుల పైకెక్కి పేర్చియార్చినవి ఇకనేమి! దీనితోనే కృష్ణదేవరాయలవారి కీర్తిదశదిశలకు వెన్నెలగాచినది. ఇదియొక్కటే శ్రీకృష్ణదేవరాయలు సాధించినకష్టకార్యమా! ఎన్నెన్ని చెప్పను? ఉదయగిరి—అదిమాత్రమెట్లు మొక్కపట్టున లోబడినదా? ఆ కాలమున దుస్సాధములని పేరుమోసిన దుర్గములలో ఉదయగిరియొకటి కొండకొట్టకొవమున్నది దుర్గము ఏటవాలయినదికొండ కొండ శిఖరములమీది బురుజులమీద మహామహాయోధులైన కావలికాయువీరభటులు—అది గజపతి దుర్గము, సైన్యమున నావందల కొలది యేనుగులు ఇంతటి మహాదుర్గము సాధింపబడినప్పటి మాటలేమాత్రమున్న ధీమాతోనున్నవాడు ప్రతాపరుద్రగజపతి కొండవీడుదుర్గమునకు త్రోవతెలియలేదు, అసలులేనేలేదు ఒక్కటేనన్నని ఇరుమత్రోవ, ఇక సైన్యములును నడపించుకొని కొండనెక్కుటయెట్లు? దారియేది? చుట్టుమహారణ్యము పరిస్థితులు చాల విషమములుగనున్నవి చాల నిరాశపూరితములుగ నున్నవి, అంతేనా! ఉదయగిరిని వదలిపెట్టవలసినదేనా? ఉదయగిరి నివదలించో ఇదియొక పెనుభూతమే ప్రక్కనుండి పొంచియుండి యెప్పుడు విజయనగరముకోటపై కదుమునా! అట్టియుకొ సాధింపవలెను. ఆలోచించినాడాలోచించినాడు కృష్ణదేవరాయలు ఉదయగిరిదుర్గము ముట్టడి చాలదీర్ఘకాలము సాగినది. అప్పటికి దుర్గములోనివారికి వస్తుసామగ్రులకు కొదువలేదు, వారికలవులేదు, సోలపులేదు విజయనగరసైన్యములకు ఆత్రమెక్కువచుచున్నది ఏమిటిదియని, ఓపిక తక్కువగుచున్నది? ముట్టడిదీర్ఘముగ సాగినకొలదిని. కాని కృష్ణదేవరాయలకు దుర్గముపశమగుట అసంభవమయినకొలదిని పట్టుదల, శౌర్యము హెచ్చుగుచున్నది ప్రాణము పణముగ నొడ్డియైన ఈకోట సాధింపవలె అంతవరకులేదు శాంతిలేదని నిశ్చయించుకొన్నారు రాయలవారు. దుర్గమునకెక్కుటకు క్రొత్తదారులు వేయించినారు. అడవికొట్టించినారు. సైన్యములు హతమగుచునేయున్నవి దుర్గమునకుమార్గములు చక్కబడుచునేయున్నవి. దుస్సాధముమకొన్న ఉదయగిరి బురుజులాయులకు వశమయినది—కటకాధీశుడయిన గజపతికిపినగరుబులును సన్నగిల్లినది. బలములన్నియును తరలించుకొని పోయి ఇక కొండవీడు చేరి దానినిభద్రపరచుకొన్నాడు. కొండవీడుమాత్రము సామాన్యమయినదా? ఉదయగిరికేమాత్రమును తీసిపోయినదుర్గముకాదది. ఉదయగిరికంటెను బలాఢ్యమయిన దుస్సాధ్యమయిన దుర్గమనిపించినది. ఎచ్చటనో కొట్టకొన పర్వత వలయ గర్భమున పదిలముగ గట్టినదుర్గమది. ఏమిబుద్ధి అవి రాయలవారికి మరల ఆలోచనయే ఈపడవ కూడ రాయలవారి బుద్ధివైభవమువలన దుస్సాధమనుకొన్న కొండవీడు సాధింపబడినది, తడచప్పరము లుకట్టి కొండపీటి కోటకొమ్ములకెగబ్రాకి విజయనగర సైన్యములుతుదకు దానిని సాధించినవి. అపూర్వము కదా రాయలవారి ప్రజ్ఞావిశేషము! ఇంతెందుకు కృష్ణదేవరాయలువారు ఉత్కళమునకు ఎత్తి వెళ్లుచున్నప్పుడు శితాబుఖాను దడగించినపుడు మాత్రము—కృష్ణరాయలవారు చేదరితారా! జరిచివెన్ను చూపినారా? విజయనగర సైన్యములు రెండుకొండలనడుమ గొందిగుండపోవలసినయవసరము కలిగినది పరిసర ప్రాంతమంతయు మహారణ్యము. ఏప్రాంతమున, ఏమూల శత్రుసైన్యము నక్కియున్నదో! కటకముగజపతికి విధేయసామంతుడయిన శితాబుఖానుడు తనస్వామి భక్తి నివెల్లడించుచు తనశక్తినంచనలేక శత్రుసైన్యాలనురుమాడుటకుప్రయత్నించినవాడు ఈకొండమీద సైన్యము ఆకొండమీద సైన్యము. ఇనుపకవచములను గూడదూసుకొని పోగలబాణజాలముప్రయోగించుధానుష్కులు శితాబుఖాను సైనికులు. వెన్నిసమునుమహా కవి వ్రాసినట్లు కుడిప్రక్కన బాణవర్షము ఎడమప్రక్కన బాణవర్షము విజయనగరసైన్యమునకు మారు మాటాడుటకు అవకాశములేదు యీ తపాగింపవలసినదే, శత్రుబాణప్రయోగమునకు గురియైచావవలసినదే వెరచినవా విజయనగరసైన్యములు? లేదు రాయలవారియాదేశముచచ్చియును కూడ నిర్వర్తింప వలసినదే. రాయలవారీమహా భయంకర దృశ్యమును వీక్షించినారు సైన్యములను గొన్నిటిని ఆమహాగమనసీమలగుండ మార్గాంతరములబంపినారు, క్షణకాలమునసే శితాబుఖానుని సైన్యము అటుక్రొత్తగవచ్చిన విజయనగరసైన్యవిభాగమునకుఇటుమోహరించి యున్నసైన్యవిభాగమునకు నడుమచిక్కినది. అపూర్వమైన దికదా ఈసన్నివేశము ఫలితము కృష్ణదేవరాయలకు విజయమే ఇటువెన్నని అతని ప్రజ్ఞావైభవమును, యుద్ధవిద్యాకౌశలమును ప్రదర్శించునవి? ఆకాలమునసే కాదు అంతకుపూర్వకాలమునసే అంతటిమహా యోధుడుద్భవించి యుండలేదనుట సత్యము. ఇంగ్లీషున చెప్పవలెనంటే అతనిని military genius అనిచెప్పవలెను! అలెగ్జాండరుప్రతిభ ఇంతకన్న గొప్పదా? నెపోలియన్ ప్రజ్ఞ ఇంతకన్న గొప్పదా? లేదు, కాదు కృష్ణరాయలవారి ప్రజ్ఞావిశేషమయింతవరకు మనకువెలియరాక పోవుటయే కారణము అతనిపేరుపైకి రాకయుండుటయు, తెలియకయుండుటకు

—

మ. ఘ. వ. నిజాంగారి రజతోత్సవము

ప్రభుత్వ నిర్ణీతకార్యక్రమము జరిగినవిధము

హైదరాబాదు [illegible]

[illegible] రజతోత్సవ [illegible]

మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవ [illegible] మిలటరీ [illegible] ప్రారంభమయ్యెను [illegible]

[illegible]

స్మాయిల్, దత్వాగినాజ్ సర్ అవిలొ [illegible], సర్ అబుల్ [illegible] మ సవారి [illegible] సర్ మ సులేమాన్ [అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి] మరియుపండితులు, న్యాయవాదులు, పురపాలకసంఘసభ్యులు, [illegible] విశేషులు [illegible] కార్యదర్శియగు నవాబు [illegible] మరియు [illegible]

[illegible]

పురోద్యానవనములో [illegible] కలియున్నలను [illegible] చేయబడియుండెను

[illegible] ప్రజలను [illegible]

జహాంగీరాబాదు [illegible] సర్ [illegible]

ఈరోజు సాయంత్రము [illegible] సైన్యాధిపతయగు [illegible] నవాబు (బిగ్రాకిస్టా)నందు, [illegible] మరియు [illegible] ప్రభువుగారికి అభినందనపత్రము సమర్పించిరి [illegible] అర్పించిరి

సైన్యాధికొంపన్నీయున ఈరోజు [illegible] జాంప్రభువుగారికి విందొసంగుచుండెను.

౧౫ ఫర్వరి

ఈరోజు సాయంత్రము గం ౧౦ లకు [illegible] దానము [illegible] సైనికుల [illegible] జరిగెను

జూబ్లీహాలులోకూడా విందేర్పడియుండుట చేత శ్రీ ప్రభువుగారు, హిల్ ఫోర్టు నుండి పురో ద్యానమునకు రా-౧౦౨౭గంటలకువిజయముచేసిరి [illegible] ఎల్లవిధములతో [illegible] ఉండిరి విందు రా-౧౦గంటలకుప్రారంభమయ్యెను ప్రత్యేకఅతిథులకు [illegible] విందువేర్పాటు చేయబడియుండెను.

విందుఆనంతరము హాల్ రూములో డ్యాన్సు జరుగుట ఆరంభమయినది డ్యాన్సు జరుగుచుండగ సుమారు ౧౦-౩౦గంటలకు [illegible] ప్రారంభించెను [illegible] ప్రభువుగారు జూబ్లీహాలునుండి బయటికి దయచేసి కొంతతడవువీక్షించి తిరిగి హాల్ రూమున కువెళ్లిరి. డ్యాన్సు సుమారుగంగ౧-౩౦గంటలవరకు జరుగుచునేయుండెను డ్యాన్సు అనంతరము శ్రీప్రభువుగారు తమభవనమునకువెళ్లిరి. రాత్రి ౧-౩౦ంటలకు ఈరోజు కార్యక్రమము ముగిసి పోయెను

౧౬ ఫర్వరి

ఈరోజు సాయంత్రము గం ౫ లకు [illegible] సాహుకార్లు, న్యాయవాదుల్లు, [illegible] పాలకసంఘము, పురోభివృద్ధిశాఖ, జమీందార్లసంఘము, పార్సీ, ఆంగ్లోఇండియన్లు, ఆంగ్లేయ, [illegible] జాతులపక్షమునను, సహకారకేం [illegible] మొదలగు సంఘముల [illegible] శ్రీప్రభువుగారికి వినతిపత్రములుసమర్పించుకొనిరి ప్రభువుగారు వెంటనే ప్రతి [illegible] ఆందు [illegible] అంటరానివారు అనుకొనబడు [illegible]

మహబూబియా దర్శించినవారి ధనపరుల [illegible]

[illegible]

ముహానుండనదితీరప్రాంతమునగల ఉస్మానియావైద్యశాల

రాత్రిదర్బారు

[illegible] పురోద్యానములో జూబిలీహాలునందు [illegible]

[illegible]

[illegible] ప్రభువుగారును [illegible] తరించిరి [illegible]

ఇదేరోజు [illegible] నగరాభివృద్ధి [illegible] మేజరు జనరల్ నవాబు మెహిదయాజంగు బహద్దరుగారు పురాభివృద్ధిశాఖపక్షమున [illegible] చందనపత్రి సమర్పించుటకు [illegible] టచే గం ౬-౩౦ లకు [illegible] నిజాం ప్రభువుగారును విజయముచేసిరి [illegible] మెహిదయాజంగుబహద్దరు [illegible] వారిని [illegible] అనంతరము [illegible] పురాభివృద్ధిశాఖపక్షమున అభినందనపత్రమర్పించిరి. దానికి ప్రభువుగారు [illegible] త్యుత్తరము నొసంగిరి తర్వాత [illegible] జనరలుగారు [illegible]

తర్వాత గం ౫ లకు విందునందు [illegible] విందునందు మంత్రులందరును [illegible] గొప్పఉద్యోగులును, ప్రభుత్వాతిథులును, హైకోర్టు న్యాయమూర్తులును, వివిధశాఖలాధ్యక్షులును పాల్గొనిరి.

అంటరానివారు అనుకొనబడువారి [illegible] చు, అస్పృశ్యుల విద్యాభివృద్ధికై ప్రత్యేకకృషి చేయవలసియున్నదనిరి

నగరోద్యానములో దీపావళి

౧౬ ఫర్వరి [illegible] దీపావళి [illegible] చిత్రవిచిత్రములైన విద్యుద్దీపములు వెలిగించి [illegible] ప్రజలెల్లరును [illegible] ప్రవేశించు అజ్ఞనిచ్చుటను [illegible] ౧౭-౧౮ ఫర్వరి తేదీ గోషా స్త్రీలకు మాత్రమే అజ్ఞ ఇవ్వబడునని ప్రభుత్వప్రకటన, శాఖవారు ప్రకటించుచున్నారు

—♦—

గోలకొండ కథలసంచిక

చందాదారులకు	వెల రు	౧-౦-౦
ఇతరులకు	,, ,,	౧-౮-౦

The best medium for reaching 70 million Andhras o the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Monday 22—2—1937 | No. 78

స్పెయినులో యుద్ధము

౧౯౩౭ ఫిబ్రవరి ౧౨ శుక్రవారము మొదలుకొని భారతదేశమున తెలిసినవార్తలనుబట్టి స్పెయినులో జరుగుచున్న యుద్ధమునకు సంబంధించిన పరిస్థితులనుచూడగా, యుద్ధముమరల అంతకంతకు తీవ్రమగుచున్నట్లు కనపడుచున్నది. ముఖ్యముపైనచూడగా ప్రభుత్వముమరల శత్రుసేనలఘాటికి ఆగలేకున్నట్లున్నది.

మలాగాపతనము

II

పైచెప్పిన పక్షప్రారంభములో విద్రోహులు మలాగాపట్టణమును పట్టుకొనుటకై సకలయత్నములను చేయుచుండిరి. ఆపట్టణమును వశపరచుకొనుటకు భూమిపై నడుచుసేనలేగాక నౌకాసేనలును విమానసేనలునుకూడ ఉపయోగింపబడినవి. షెర్‌గెల్లానుండి మలగాముసేనలనుపంపుటకు తుదకు ఖాస్గిమోటరులారీలనుకూడ ఉపకారముగ ఉపయోగించవలసివచ్చెను. ఇకయుద్ధములో గాయపడినవారలకు చికిత్సచేయుటకై డాక్టరను నర్సులను దొరకినవారలనందరిని యుద్ధరంగమునకు విద్రోహులు బలాత్కారముచేసి పంపిరి. మాలనీపట్టణములో అనేకులు ఇన్ఫ్లుయెంజాజ్వరముతో బాధపడుచున్నను ఒక్కడాక్టరునైనను ఉంచినవారుకారు. మలాగాపై విద్రోహులు దాడిచలుపుచుండునపుడు ఇతరప్రాంతములనుండి ఆపట్టణములోనివారలకు ఎట్టిసహాయముగాని చేరకుండ అటంకపరచుట సుఖముగసాధ్యమగుటకై అప్రాంతమందలి రోడ్లనువంతెనలను భగ్నముచేయుటకు విద్రోహులుఆశ్రయించిరి. మలగాలమున్న స్పెయిను సముద్రతీరపు ఆగ్నేయభాగముపై నీటిలోనడచునౌకనుండి అదృశ్యులై బాంబులువేసిరి. కానిఫలము శూన్యమాయెను. అయినను విద్రోహులు అధైర్యపడలేదు. మలాగాను నాలుగుదిక్కులనుండి ఆక్రమించుకొనుటకై నాలుగుసేనలు వేరువేరుగా పంపబడెను. అందు గ్రానడానుండియు ప్యూంజేరోలానుండియు బయలుదేరిన సేనలురెండును ఒకనిర్ణీతస్థానము సమ్మేళనముపొంది రెట్టింపుబలముతో మాలగాపై దాడిసలుపునట్లును ఈసేనలకు నౌకాదళము తోడ్పడవలసినట్లును ఏర్పాటుచేయబడెను. ఇందు గ్రానడాసేనలు ౫ ఫిబ్రవరినాడు మలాగాకు ఉత్తరదిశన ౮ మైళ్లలోనున్న కోలెమొనారును ఆక్రమించుకొనునప్పటికి దక్షిణదిక్కు మువైపు నడచుచున్న [illegible] సేనలింకను ముందడుగు [illegible] ఉంచలేదు. ఇంతలో [illegible] ౧౦ [illegible] విద్రోహుల యుద్ధనౌక మలాగాపై బాంబులనువిసరెను. అందుచే ఒకఅంగుళం ప్రభుత్వవిమానములకు విద్రోహనౌకలకును పోరాటముజరిగెను. మొత్తముపై విద్రోహులే గెలిచినట్లున్నది. ౭ ఫిబ్రవరినాడు విద్రోహులు మలాగాకు ౧౦ మైళ్లదూరములో [illegible] [illegible]

[illegible]

ఈవిజయముతో ఒడలుమరచి నగరవీధులయందు నగరవాసులను చిత్రవధగావించెను.

మలాగాయుద్ధములో ప్రభుత్వసైనికులు ౮౦ మంది చనిపోవ, విద్రోహసైనికులలో కొద్దిమందిమాత్రము గాయపడిరని ప్రభుత్వసైనికులు ఇండ్లమరుగున దాగియుండి శత్రువులను ప్రతిఘటించలేదనియు జనరల్ డెల్లానో గారు బ్రాడ్‌కాస్టుగా ఉపన్యసించుచు చెప్పిరి. కానిజిబ్రాల్టరునుండి ఫిబ్రవరి ౧౧వ తేదినాడు వెడలినవార్తవలన ౫౦౦౦ మంది ప్రభుత్వసైనికులును ౩౫౦ మంది విద్రోహులును నష్టమైనట్లు ఒకప్రేక్షకునివలన తెలిసినట్లు చెప్పుచున్నది. విద్రోహులసేనలు విజయమునొందినతోడనే పట్టణమంతయు కొల్లగొట్టి నాశముచేసినటుల ఇంగ్లీషుప్రేక్షకునివలన తెలిసెను. ఇట్లు ఈమహాదావుడియంతయును ముగియగానే సెల్లిశ్ ప్రభువు తాత్కాలికముగా మిలిటరీగవర్నరుగా నియోగింపబడిరి. కానివారు ఎవరిని పరిపాలించవలెనో తెలియుటలేదు. ఏలనన పట్టణములో జరిగిన ఘోరములను భరించలేక ౫౦౦౦ మందిప్రజలు కుటుంబములతో సహా మలాగాను వదలిపెట్టి మూటముల్లెలతో లేచిపోవలచిరి. కమ్యూనిస్టు నాయకులు పట్టణము విద్రోహులవశముగాకపూర్వమే ౫ ౦ లక్షల పెసాస్ విలువగల ధనము తీసికొని ఓడలోపారిపోయిరి.

మలాగా మహాయుద్ధప్రారంభములో ఇటలీ యుద్ధనౌకలు రెండు స్పెయినుసముద్రమునుండి కార్తజీననుండి మలాగాకుపోవుచుండిన ప్రభుత్వయుద్ధనౌకలను అటంకపరచి విద్రోహులకు తోడ్పడుటచేతనే విద్రోహులకు జయముకలిగినదని స్పెయిను మంత్రివర్గమువారు ౧౦ ఫిబ్రవరినాడు తీర్మానించిరి. ఇటలీవారు ఇదిఖండించుచు ఇదినిరాధారమనియు నాటంటీ స్పెయిను సంగతి చెప్పుతో ప్రభుత్వసేనలందు విదేశీయులెంతమంది రులున్నట్టే విద్రోహుల సేనలందును ఇటలీవారలుండవచ్చుననియు వెంటనేసమాధానమిచ్చిరి. మలాగాపోయినదని స్పెయినుప్రభుత్వమువారు ఏడ్చుచుండ ఇటలీప్రభుత్వమువారు సంతోషించుచుండిరనిని దీనిభావమేమి?

ఇతరప్రాంతములలో విజయములు

ఈలోగా మలాగాప్రాంతమునగాక ఇతరప్రాంతములందు విద్రోహులకును ప్రభుత్వపక్షమువారికిని గలిగిన పోరాటములను [illegible] [illegible] ఇతరప్రాంతములందు ఫిబ్రవరి ౮ నుండి జరిగిన మూడునాలుగురోజులలో గణింపదగిన జయాపజయములు కనిపించుచున్నవి. అందు మొదటిది ఓవెడో విద్రోహులకు వశమగుట. ౮ ఫిబ్రవరినాడు [illegible] [illegible]

[illegible]

ద్ధము ఫిబ్రవరి ౬వ తేదినాడు తిరిగి విద్రోహులచే ప్రారంభింపబడి అది అంతయు తీవ్రముగసాగినతర్వాత విద్రోహులు గెలిచిరి. యుద్ధము మాడ్రిడునగర దక్షిణభాగములో ప్రభుత్వశిబిరములకు కుడిదిక్కు విడిసియుండిన విద్రోహులసైనికులు ప్రారంభించిరి. ప్రభుత్వసేనలెంత ధైర్యసాహసములుచూపినను విద్రోహులసేనలధికముగనుండుటచే అపజయము తప్పినదికాదు. మాడ్రిడు అలోరాప్రాంతములో ప్రభుత్వజయము.

౫ ఫిబ్రవరినాడు అలోరాప్రాంతములో విద్రోహసేనలు ప్రభుత్వపక్షము వెదిరించి వారికి పారిపోవలసిన గతిపట్టెను. చాలవరకు మాడ్రిడునగరమువద్దవిశ్వవిద్యాలయప్రాంతములో విద్రోహులు పూర్వము నాలుగుసార్లు పట్టుకొనయత్నించి వెనుకకు తిరిగిపోవలసివచ్చినంతటి దుస్సాధ్యమగు కంటకములను ప్రభుత్వసేనలు పట్టుకొనుట ఇదియు ఫిబ్రవరి ౫ నాడే జరిగెను.

చిల్లర పోరాటములు

ఫిబ్రవరి ౫ వ తేదినాడు అలోరాప్రాంతములో విద్రోహులసేనలు ప్రభుత్వమువారి యుద్ధవిమానములు విద్రోహుల విమానముల మాడింటిని ముట్టడించి రెంటిని పడగొట్టె మూడవది గత్యంతరములేక క్రిందికిదిగవలసివచ్చెను. మాళ్ళ ప్రాంతములో అదేతేది ప్రభుత్వవిమానమొకటి విద్రోహుల అశ్వికదళముపై బాంబులనువేసి చెల్లాచెదరుచేసెను.

టొలీడో వైపు ప్రభుత్వసేనలు తామేశత్రుసేనలపైకి దాడివెడలుచు విజయముపొందుచున్నట్లు మాడ్రిడునుండి ౯ ఫిబ్రవరినాడు వచ్చినవార్తవలన తెలిసినది. మాడ్రిడును అహారపదార్థములు రావలసినమార్గములన్నియు అప్పటికి ప్రభుత్వవశమైయుండెను. ఉత్తరదిశలో ప్రభుత్వ శతఘ్నులు ఓవిడోమీదను గిజాక్ దగ్గరలోనున్న ఒకిగ్రామముమీదను అగ్నివర్షము కురిపించుచుండెను.

* * * *

వాలెన్సియాఘట్టము

[illegible] చేతిక్కిన విద్రోహులు ఇప్పుడు స్పెయిను ప్రభుత్వ కేంద్రస్థానమునగు వాలెన్సియాను ఆక్రమించుటకు ప్రయత్నములు చేయసాగిరి. ఫిబ్రవరి ౭ వ తేదీవరకే మాడ్రిడు, వాలెన్సియాల మధ్యరోడ్డును సగము ఆక్రమించి [illegible] [illegible]

[illegible]

త్వదళములు పూర్తిగా నాశనమైనవని విద్రోహులు ప్రకటించినారు.

మరలఇటుపక్క తేలి ఘోరయుద్ధము మాడ్రిడుకు ఆగ్నేయభాగము ౧౫ మైళ్ల దూరములో వాలెన్సియారోడ్డు ఆక్రమణగూర్చి జరిగెను. ఫిరంగులు అధికముగాప్రయోగించబడుటచే ఉభయపక్షములందును చాలమందిమరణించిరి. ౧౧ ఫిబ్రవరినాడు ప్రభుత్వమువారు ౨౫ టాంకులతో జరమానివద్దనున్న విద్రోహసేనలపైదాడివెడలిరి కాని ఫలితములేదయ్యె. విద్రోహులకు మొరాకో అశ్వికదళము, జర్మను సైనికులు సహాయము చేయుచుండిరి. అంతటనుకుడ నాలెన్సియా మాడ్రిడ్-ఆర్గాండాపాపురసవద్ద ముఖ్యస్థానములను ప్రభుత్వపక్షము ౧౦వ తేదినాడు ఆక్రమించెను. ౧౨ ఫిబ్రవరి రాత్రి ౧౦ గంటలకు విద్రోహులువాలెన్సియాపట్టణమునుముట్టడించి సముద్రముపైనుండి ఫిరంగులనువేసిరి. ప్రభుత్వమువారు యుద్ధమునకుపూర్వమే నగరమందలిజనులను హెచ్చరించుటచే చాలమందిజనులు రక్షణస్థానములకుపోయి తలదాచుకొనిరి. అందుచే కొలదిమంది మరణించినట్లు తెలియుచున్నది. పట్టణముపైవిద్రోహులు ౩౦ ఫిరంగులను యుద్ధనౌకలనుండిప్రేల్చిరి. నష్టవివరములు పూర్తిగా ఇంకను తెలియలేదు.

* * * *

III

మాడ్రిడు ఘట్టము

ఈఫిబ్రవరి ౬వ తేదినాడు తిరిగిఈవిద్రోహులచే ప్రారంభింపబడిన మాడ్రిడుయుద్ధమహాఘోరముగాజరుగుచున్నది. మాడ్రిడును ఆహారము తీసికొనిపోవుచున్న ప్రభుత్వసేనలపై ౧౧ ఫిబ్రవరినాడు విమానములు బాంబులువేసి నష్టముచేసెను. ఆకాశవిమానములనుండి అధికముగా బాంబులనువేయుచున్నారు. ౧౫ ఫిబ్రవరినాడు ప్రభుత్వమువారు మాడ్రిడు సంరక్షణకై జనరలుమియాజాను సర్వసేనాధిపతిగ నియమించిరి.

ఇతర ప్రాంతములలో పోరాటములు

జరామాయుద్ధరంగములో విద్రోహులు ప్రభుత్వపక్షముతో ౧౫ ఫిబ్రవరినాడు చాలఘోరముగయుద్ధముచేసి వేయిమందిని కోల్పోయిరని ప్రభుత్వమువారు ప్రకటించినారు. మొదట టాంకులు ఫిరంగులతో దాడితో విద్రోహులు గెలుచుచుండగా ప్రభుత్వమువారు డైనమైటులనుపయోగించగనే విద్రోహులు పారిపోవలసివచ్చెను. కానిపోవునప్పుడు నారకపోక బాంబులనుఅధికముగా ప్రభుత్వసేనలపై వేసిపోయెను.

ఇంకొకచట మాడ్రిడు ఆగ్నేయదిశలో ౨౦ మైళ్లదూరమున అర్గండాపంతెన సమీపములోనున్న పావములో యుద్ధము మహాఘోరముగా [illegible] భాగములనుండియు జరుగుచున్నది.

* * * *

[illegible]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy.